




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:04 సంచిక :363 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 26 -ఆగస్టు - 2025


## పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక

అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్

ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన అంటూ విశ్లేషణ

ఎన్నికల్లో రిగ్గింగ్, చట్టసభలు పూర్తిగా నిర్వీర్యం

తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి

ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని వెల్లడి



గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకున్నారని ఒక నివేదిక సంచలన విషయాలు వెల్లడించింది. ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. మిగతా..2లో

## రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

రష్యాలో భారతీయులకు ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుదల

ముఖ్యంగా మెషినరీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్

రష్యన్ కంపెనీలు భారత నైపుణ్యంపై ఆసక్తి చూపుతున్నాయని వెల్లడి

ఇప్పటికే నిర్మాణం, టెక్స్‌టైల్ రంగాల్లో వేలాది మంది భారతీయులు

రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ కీలక విషయాలు వెల్లడి



ఢిల్లి : రష్యాలో భారతీయ నిపుణులకు, కార్మికులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సంప్రదాయ రంగాలతో పాటు ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి కీలకమైన విభాగాల్లోనూ రష్యన్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడానికి అధిక ఆసక్తి చూపుతున్నాయి. ఈ విషయాన్ని రష్యాలో భారత రాయబారిగా

## రాష్ట్ర రైతాంగానికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ..

- తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు.
- కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు.



హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన.

## ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి,

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం...
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై న్యాయసలహా తీసుకోనున్న నేతలు
- ఈనెల 27న బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొననున్న సీఎం, మంత్రులు




హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి పయనమయ్యారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో

## బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి



- బీఆర్ఎస్‌లో తిరిగి చేరిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి
- రెండేళ్ల క్రితం పార్టీని వీడటం పొరపాటని అంగీకారం
- గతంలో తీసుకున్న నిర్ణయం పట్ల క్షమాపణ కోరిన నేత
- కమలం పార్టీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకున్న విజయ భారతి

## ఏపీలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు



- వాయువ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.
- రేపు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

## సముద్రంలోకి భారీగా కృష్ణా వాటర్..

# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- బనకచర్ల ప్రాజెకు నిర్మించి రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 80శాతానికి పైగా రిజర్వాయర్లు నిండినట్లు సీఎంకు అధికారులు వివరించారు.
- ఎగువ రాష్ట్రాల ప్రవాహాలతో సముద్రలోకి 1969 టీఎంసీలు వృథాగా పోయిందని సీఎం చంద్రబాబుకు అధికారులు




అమరావతి : ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల తో సముద్రంలోకి భారీగా వరద ప్రవాహం పోతోంది. దీంతో ఈ నీటిని వినియోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెకు నిర్మించి రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు. అయితే కొన్ని అభ్యంతరాల వల్లే బనకచర్ల నిర్మాణం అడుగు ముందుకు

## యూరియా కొరత.. మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ



- రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.
- 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అచ్చెన్నాయుడు వివరించారు.

## ప్రజల్లో భ్రమలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న అమిత్ షా

### విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై విమర్శలు

ఢిల్లి : వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నిరాశలో కూరుకుపోయిందని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. అందుకే హస్తం పార్టీ ప్రజల్లో భ్రమలను సృష్టిస్తోందని మండిపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా పలు ముఖ్యమైన విషయాలను పంచుకున్నారు.

**'అందుకే కాంగ్రెస్?లో నిరాశ'**

"ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాభిప్రాయ కార్యక్రమాలతో ముందుకెళ్తోంది. బీజేపీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతోంది. ఈ రెండింటికి చాలా తేడా ఉంది. వరుస ఎన్నికల్లో పరాజయాల వల్ల కాంగ్రెస్ పార్టీ నిరాశలో కూరుకుపోయింది. అందుకే ప్రజల్లో భ్రమలు సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. వారి మాటలను ప్రజలు నమ్మరు. ఎందుకంటే మాకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కాంగ్రెస్



పార్టీ కంటే చాలా రెట్లు ఎక్కువ. మేం ప్రజలతో నేరుగా మాట్లాడుతాం. అధికారంలోకి మేమేదో యాదృచ్ఛికంగా రాలేదు" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

**పార్లమెంట్లోకి సీఐఎస్ఎఫ్ బలగాలపై రిప్లై**

మరోవైపు, పార్లమెంట్?లో తాము నిరసన తెలియజేస్తున్నప్పుడు తమను అణిచివేయడానికి అక్కడికి సీఐఎస్ఎఫ్ బలగాలు వచ్చాయని విపక్షాలు చేసిన ఆరోపణలపై అమిత్ షా స్పందించారు. అది చట్టబద్ధమైన విపక్షాల నిరసనను అణచివేయడానికి చేసిన ప్రయత్నం కాదని వివరించారు. "ముందుగా దయచేసి ఈ ఒక్క విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోండి.

## ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు

# చెప్పనక్కర్లేదు

ప్రధాని మోదీ డిగ్రీ వివరాల వివాదంపై

ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

వివరాలు వెల్లడించాలన్న కేంద్ర సమాచార

కమిషన్ (సీఐసీ) ఆదేశాల రద్దు

ఢిల్లీ యూనివర్సిటీ పిటిషన్‌కు అనుకూలంగా

తీర్పు వెల్లడించిన న్యాయస్థానం

విద్యార్థుల రికార్డులు గోప్యంగా ఉంచాల్సిన

బాధ్యత యూనివర్సిటీదేనన్న వాదన

కేవలం ఉత్సుకత కోసం సమాచారం

ఇవ్వలేమని కోర్టుకు తెలిపిన డీయూ

ఆర్టీఐ దరఖాస్తుదారు వాదనలను తోసిపుచ్చిన హైకోర్టు



ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్హతలకు సంబంధించిన వివాదంపై ఢిల్లీ హైకోర్టు సోమవారం కీలక తీర్పును వెలువరించింది. ఆయన బ్యాచిలర్ డిగ్రీ (బీఏ) వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ యూనివర్సిటీని (డీయూ) ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) జారీ చేసిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

మొదటి పేజి తరువాయి

## ఏపీలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

అమరావతి, ఆగస్టు25 : వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలపై సముద్ర మట్టానికి 1.5 - 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే 48 గంటల్లోపు అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. రేపు (మంగళవారం) ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు , మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో రేపు(మంగళవారం) అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. అలాగే, విశాఖపట్నం జిల్లాల్లో బుధవారం అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

## రాష్ట్ర రైతాంగానికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ..

### మంత్రి తన లేఖలో ఇంకా ఏమన్నారో ఓసారి చూద్దాం..

'కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. %=ఖీజూ% లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు.

### రైతుల ముసుగులో ఆందోళనలు..

'రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవరకైనా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం...

వారు చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు రాష్ట్రపతి వద్ద, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంపై న్యాయసలహా తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పర్యటన ముగిసిన తర్వాత వీరు ఎల్లుండి (ఆగస్టు 27) బీహార్ వెళ్లనున్నారు. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న ఎన్నికల పాదయాత్రలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు తెలంగాణ మంత్రులు కూడా ఈ యాత్రకు హాజరుకానున్నారు.

## ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు చెప్పనక్కర్లేదు

జస్టిస్ సచిన్ దత్తా ఈ మేరకు తీర్పును ప్రకటించారు. సీఐసీ ఆదేశాలను సవాలు చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీ గతంలో హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం, తాజాగా యూనివర్సిటీ వాదనలతో ఏకీభవించింది. 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించేందుకు అనుమతించాలంటూ నీరజ్ అనే వ్యక్తి చేసిన ఆర్టీఐ దరఖాస్తు మేరకు సీఐసీ 2016లో ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఉత్తర్వులపై హైకోర్టు 2017లోనే స్టే విధించింది. విచారణ సందర్భంగా ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. విద్యార్థుల రికార్డులను విశ్వాసంతో భద్రపరిచే బాధ్యత తమపై ఉందని, వాటిని గోప్యంగా ఉంచాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపారు. కేవలం తెలుసుకోవాలన్న ఉత్సుకత కోసం, విస్తృత ప్రజా ప్రయోజనం లేనప్పుడు ఆర్టీఐ చట్టం కింద ఆ సమాచారాన్ని బహిర్గతం చేయలేమని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ 1978లో బీఏ డిగ్రీ పొందినట్లు తమ వద్ద రికార్డులు ఉన్నాయని, వాటిని కోర్టుకు చూపడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కూడా పేర్కొన్నారు. మరోవైపు, ఆర్టీఐ దరఖాస్తుదారు తరఫు న్యాయవాది... ప్రధాని విద్యా వివరాలు తెలుసుకోవడంలో విస్తృత ప్రజా ప్రయోజనం ఉందని వాదించారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన హైకోర్టు, ఢిల్లీ యూనివర్సిటీ వాదనకే మొగ్గుచూపి సీఐసీ ఆదేశాలను రద్దు చేసింది. తాజా తీర్పుతో ఈ వివాదానికి తెరపడినట్లయింది.

## రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

ఆయన ఇటీవల రష్యా ప్రభుత్వ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలను పంచుకున్నారు. రష్యాలో మానవ వనరుల అవసరం ఉందని, అదే సమయంలో భారత్‌లో నైపుణ్యం కలిగిన మానవశక్తి అందుబాటులో ఉందని వినయ్ కుమార్ తెలిపారు. "ప్రస్తుతం రష్యా చట్టాలు, నిబంధనలు, కోటా పరిమితులకు లోబడి అక్కడి కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. ఇప్పటివరకు ఎక్కువగా నిర్మాణ, టెక్స్‌టైల్ రంగాల్లోనే మనవాళ్లు పనిచేస్తున్నారు. అయితే, ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక విభాగాల్లోనూ వారి అవసరం పెరుగుతోంది" అని ఆయన వివరించారు. భారతీయులు అధిక సంఖ్యలో రష్యాకు వస్తుండటంతో రాయబార కార్యాలయంపై పనిభారం కూడా పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం వచ్చి వెళ్లే వారికి పాస్‌పోర్ట్‌ల పునరుద్ధరణ, పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్‌లు పోగొట్టుకున్నప్పుడు అందించే సేవలు వంటి కాన్సులర్ సేవలు ఎక్కువగా అవసరమవుతున్నాయని తెలిపారు. అమెరికా, కెనడా, యూకే వంటి పాశ్చాత్య దేశాలు వలసల విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్న తరుణంలో, రష్యా భారతీయులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్-రష్యా మధ్య ఎప్పటినుంచో బలమైన స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రష్యాలో భారతీయులకు ఉపాధి అవకాశాలు పెరగడం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### సముద్రంలోకి భారీగా కృష్ణా వాటర్..


## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ఇదిలా ఉంటే ఈసారి కూడా సముద్రంలోకి వరద ప్రవాహం వృథాగా పోయింది.

### రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు.. రూ. 8 కోట్లు విడుదల

అయినా సరే హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాల కు సీఎం చంద్రబాబు కృష్ణా జలాల ను అందజేశారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్‌శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 80శాతానికి పైగా రిజర్వాయర్లు నిండినట్లు సీఎంకు అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార నదుల ద్వారా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 310 టీఎంసీలు వినియోగించినట్లు తెలిపారు. హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాల ప్రాజెక్టులకు నీళు తరలించినట్లు పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా కుప్పంకు సైతం కృష్ణానీళ్లు అందజేసినట్లు చెప్పారు. ఇక ఎగువ రాష్ట్రాల ప్రవాహాలతో సముద్రలోకి 1969 టీఎంసీలు వృథాగా పోయిందని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. దీంతో 1969 టీఎంసీలు సముద్రంలో చేరడంపై ఈ సమీక్షంలో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని పాజిబులిటీ ఉన్నంత వరకూ వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి



తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి పాతగూటికి చేరారు. ఆమె బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగొచ్చారు. సుమారు రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడం తాను చేసిన పొరపాటని ఆమె అంగీకరించడం గమనార్హం. గతంలో బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేసిన ఆలూరు విజయభారతి, రెండేళ్ల క్రితం ఆ పార్టీని వీడి కమలం గూటికి చేరారు. బీజేపీలో ఆమెకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా బాధ్యతలు అప్పగించారు. అయితే, తాజాగా ఆమె తన రాజకీయ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకున్నారు. బీజేపీకి రాజీనామా చేసి, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా, రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి వెళ్లాలన్న తన నిర్ణయం సరైనది కాదని ఆమె పేర్కొన్నారు. ఆనాడు తాను తీసుకున్న నిర్ణయం పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఆమె క్షమాపణలు కోరారు. "ఈ సభాముఖంగా మీ అందరి ముందు ఒకటి చెబుతున్నాను. రామన్నా (కేటీఆర్) ఐయామ్ వెరీ సారీ. రెండేళ్ల క్రితం నేను ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నాను. మీరు ఎప్పుడైతే వెల్‌కం బ్యాక్ హోం అన్నారో.. ఎక్కడో పరాయి దేశం నుంచి నా ఇంటికి వచ్చినంత సంతోషంగా ఉంది" అని ఆమె అన్నారు. ఇకపై తన రాజకీయ ప్రస్థానం బీఆర్ఎస్ పార్టీతోనే కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# యూరియా కొరత.. మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ

మొదటి పేజి తరువాయి

అమరావతి, ఆగస్టు25 : రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.



ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### యూరియా కొరత.. అధికారులపై

### మంత్రి పయ్యావుల ఫైర్

మరోవైపు.. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలినేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో యూరియా కొరతపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 5000 టన్నులు ఎక్కువగా మంజూరు చేసిందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ప్రతిపాదనలను ఎందుకు పంపించారని ఫైర్ అయ్యారు. సాగు విస్తీర్ణం తగ్గినా ఎందుకు యూరియా కొరత వస్తోందని నిలదీశారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూరియా పక్కదారి పట్టిందనే ఆరోపణల్లో వాస్తవం ఎంత అని ప్రశ్నించారు. సొసైటీల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

# ప్రజల్లో భ్రమలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న అమిత్ షా

మొదటి పేజి తరువాయి



పార్లమెంటు లోపల భద్రతగా ఎవరూ ఉండాలనే నిర్ణయించే అధికారం స్పీకర్?కు ఉంటుంది. గతంలో అక్కడ దిల్లీ పోలీసులు ఉండేవారు. ఇప్పుడు సీఐఎస్ఎఫ్ బలగాలు ఉంటున్నాయి. సభా భద్రతా పరిధిలోకి వచ్చిన వెంటనే, వారిని సీఐఎస్ఎఫ్, దిల్లీ పోలీసు సిబ్బందిగా పరిగణించరు. మార్షల్స్?గా పరిగణిస్తారు. వారు స్పీకర్ ఆదేశాల మేరకు పనిచేస్తారు. స్పీకర్ ఆదేశించినప్పుడు మాత్రమే మార్షల్స్ సభలోకి ప్రవేశిస్తారు" అని అమిత్? షా స్పష్టం చేశారు. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించామని మోదీ ప్రభుత్వం అంగీకరించిందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ ఇటీవలే విమర్శించారు. సభలో వారి ఉనికికి ఏ పేరు ఉపయోగించినా అది పార్లమెంటుకు అవమానమని పేర్కొన్నారు. అమిత్ షా రాష్ట్రాల మండలి నియంత్రణను స్వాధీనం చేసుకున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సైతం ఇదే విధంగా స్పందించారు. ఈ క్రమంలో అమిత్ షా తాజా ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.

### విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై విమర్శలు!

అలాగే విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై సైతం అమిత్ షా విమర్శలు గుప్పించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని వామపక్ష సానుభూతిపరుడిగా అభివర్ణించారు. ఆయన ఇచ్చిన సల్వా జుడుంపై తీర్పు కారణంగా మరణశయ్యపై ఉన్న వామపక్ష తీవ్రవాదం రెండు దశాబ్దాలకు పైగా మనుగడ సాగించగలిగిందని అన్నారు. ఈ తీర్పుతో ఆదివాసుల ఆత్మరక్షణ హక్కును అంతం చేసి, నక్సల్స్?ను రక్షించారని ఆరోపించారు. "విపక్ష కూటమి వామపక్ష భావజాల సానుభూతిపరుడైన వ్యక్తిని తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ చేసింది. 2011 జులైలో జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్?తో కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డి సల్వా జుడుంకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. మావోయిస్టులపై పోరాటం చేసేందుకు గిరిజన యువకులను ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించడం చట్ట విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం అని తీర్పునిచ్చారు. ఛత్తీస్?గఢ్?లో బీజేపీ సర్కార్ అధికారంలో ఉన్నప్పుడు ఈ తీర్పు వెలువడింది. సల్వా జుడుం తగినంత సంఖ్యలో, శాశ్వత ప్రాతిపదికన తగిన శిక్షణ పొందిన ప్రొఫెషనల్ పోలీసు దళాన్ని కలిగి ఉండటం ద్వారా పౌరులకు తగిన భద్రత కల్పించడం కోసం రాష్ట్రం రాజ్యాంగ బాధ్యతలను విస్మరించడమే అని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పుతో రాత్రికి రాత్రే గిరిజన యువకులను తొలగించారు. చాలా చోట్ల భద్రతా దళాలపై దాడులు జరిగాయి. జస్టిస్ సుదర్శన్ రెడ్డి కంటే ముందే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి. ఎందుకంటే రాహుల్ తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా వామపక్ష భావజాలం ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంచుకున్నారు. ఈ తీర్పు కారణంగా నక్సల్స్ రక్షణ లభించింది"

**అమిత్ షా, కేంద్ర హోం మంత్రి**

### 'ఆదివాసీల రక్షణకే సల్వా జుడుం ఏర్పాటు'

విద్య, రోడ్లు, ఆరోగ్య సంరక్షణ కోరుకునే ఆదివాసీలు సల్వా జుడుంను ఏర్పాటు చేశారని అమిత్ షా తెలిపారు. తమను రక్షించుకోవడానికి గిరిజనులు సల్వా జుడుం ఏర్పాటు చేసుకున్నారని, కానీ దాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేసుకున్నారు. "సుప్రీం కోర్టు రికార్డులలో అది ఉంది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి సల్వా జుడుంను రద్దు చేశారు. ఆదివాసీల ఆత్మరక్షణ హక్కును ఆయన అంతం చేశారు. అందుకే నక్సలిజం మరో రెండు దశాబ్దాలు కొనసాగింది. సల్వా జుడుం తీర్పునిచ్చే సమయంలో నక్సలిజం అంతరించిపోయే దశలో ఉంది. ఆ తీర్పుతో సేఫ్?గా ఉండిపోయింది" అని షా తెలిపారు.

# పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక

మొదటి పేజి తరువాయి

పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు. మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక



పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు. మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు. ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీకాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని మాటియో బియాంచి తన కథనంలో ముగించారు.

# అమెరికా ఎన్నో ప్రయత్నాలు

# కానీ తలొగ్గే ప్రసక్తే లేదు

### అమెరికాపై మండిపడ్డ ఖమేనీ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరోసారి అమెరికాపై మండిపడ్డారు. తమను లొంగదీసుకోవడానికి వాషింగ్టన్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కానీ దానిని ఎదుర్కొనేందుకు కలిసి కట్టుగా పోరాడదామని తెలిపారు. అదే సమయంలో భాగస్వామ్య పక్షాలకు పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా అమెరికాకు తలొగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి అధికారిక వెబ్‌సైట్‌లో ఓ ప్రకటన జారీ చేశారు.

### ఏ ప్రభుత్వం పాలించాలనే విషయంపై చర్చ!

అయితే జూన్‌లో తమ అణు కేంద్రాలను లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేయడం ప్రతీకార చర్యను ప్రేరేపించిందని ఖమేనీ తెలిపారు. టెహ్రాన్‌ను అస్థిరపరిచేందుకే అమెరికా ప్రణాళిక రూపొందించిందని ఆరోపణలు చేశారు. ఇటీవల యుద్ధం ప్రారంభంలో ఇజ్రాయెల్ దాడి చేసిన మరుసటి రోజు అమెరికన్ ఏజెంట్లు యూరప్‌లో భేటీ అయ్యారని తెలిపారు.తమ దేశాన్ని తదుపరి ఏ ప్రభుత్వం పాలించాలి అనే విషయంపై చర్చించారని చెప్పారు. ఏదేమైనా ఇరాన్ విధేయతగా ఉండాలని అమెరికా కోరుకుంటోందని చెప్పారు. ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ప్రభుత్వం సహా ఇరాన్ మొత్తం తమ సైన్యానికి అండగా నిలబడిందన్నారు. అందుకే శత్రువులను గట్టిగా దెబ్బతీశామని తెలిపారు. అంతర్గత విభేదాలపై హెచ్చరించారు. కొన్నివిదేశీ శక్తులు రెచ్చగొడుతున్నాయని పేర్కొన్నారు.

### అమెరికాను చాచి లెంపకాయ కొట్టాం!

కొన్ని రోజుల క్రితం ఇజ్రాయెల్?తో కాల్పుల విరమణ తర్వాత ఖమేనీ మాట్లాడారు. ఇజ్రాయెల్‌పై విజయం సాధించామన్న ఖమేనీ, అమెరికాను చాచి లెంపకాయ కొట్టామన్నారు. ఖతార్‌లోని అమెరికా బేస్‌ను తమ క్షిపణులు ధ్వంసం చేశాయని వెల్లడించారు. ఇజ్రాయెల్ అంతం అవుతందనే కారణంతో అమెరికా జోక్యం చేసుకుందని అభిప్రాయపడ్డారు. దీని వల్ల అమెరికాకు ఎలాంటి ప్రయోజనం అందుకోలేదని చెప్పారు. కాల్పుల విరమణ తర్వాత తొలిసారి టీవీ ప్రసంగం చేసిన ఖమేనీ, కిందపడ్డా తనదే పైచేయి అనే తరహాలో ఇరాన్ సుప్రీం లీడర్ మాట్లాడారు.



### ఖమేనీ హత్యను ఆపా!

అనంతరం ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో విజయం తమదే అన్న ఖమేనీ మాటలను ట్రంప్ కొట్టి పారేశారు. ఈ ఘర్షణలో ఇరాన్ ఘోరంగా ఓడిపోయిందన్న వాస్తవాన్ని ఒప్పుకోవాలన్నారు. అంతేకాకుండా ఖమేనీ హత్య చేయాలని ఇజ్రాయెల్ చేసిన ప్లాన్?ను అడ్డుకున్నానని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇజ్రాయెల్? ప్రభుత్వం యుద్ధం సమయంలో ఖమేనీని హత్య చేయాలనే ప్రణాళికను రచించింని, కానీ తాను ఇజ్రాయెల్ ప్రణాళికను వీటో చేశానని చెప్పుకొచ్చారు. అయితే దాదాపు 12 రోజులుగా సాగిన ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధంతో పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. జూన్? 13న ఇరాన్?లోని అణు స్థావరాలు, మిలిటరీ కమాండర్లు, శాస్త్రవేత్తలు లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. అనంతరం ఇరాన్ ప్రతిస్పందించింది. జూన్? 22న ఇరాన్?లోని అణు స్థావరాలపై అమెరికా సైతం దాడి చేసింది. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? జోక్యం చేసుకుని ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. అనంతరం కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఇరాన్ మీడియా చెప్పింది. అటు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# బస్తీ వాసులకు అండగా ఉంటా కార్పొరేటర్ దీపిక హామీ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రెజిమెంటల్ బజార్ గురుద్వారా పక్క గల్లీలో చిన్న వర్షానికే ఇళ్లలోకి నీళ్లు చేరి బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో రోజుల కృషి తర్వాత స్టార్మ్ వాటర్ డ్రెయిన్ శాంక్షన్ అయినా, పనులు కొనసాగుతున్న సమయంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత వారం రోజుల నిరంతర వర్షాల కారణంగా సమస్యలు మరింత పెరగడంతో, సోమవారం కార్పొరేటర్ దీపిక బస్తీని సందర్శించారు. హైదరాబాద్ మెట్రో నీటి సరఫరా మురుగునీటి బోర్డు మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, బస్తీ ప్రజలకు అండగా ఉంటానని, అతి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో జిహెచ్ఎంసి ఏఈ చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ హరి, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ %ఐ% ఎస్.బి బిజీఎం ఆశిష్, వర్క్ ఇన్స్పెక్టర్లు కాజా, శ్రీనివాస్, కాంట్రాక్టర్, అలాగే బిజెపి డివిజన్ అధ్యక్షుడు జీతు, ప్రశాంత్, కమిటీ సభ్యులు రమేష్ యాదవ్, గణేష్, రాహుల్, అనిల్, సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 102 ఫిర్యాదులు









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి వినయ్ కృషా?రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో మట్టి గణేశుల పంపిణీ కార్యక్రమం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మట్టి గణేశుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, డివిజన్ ప్రజలకు మట్టి గణేశ విగ్రహాలను ఉచితంగా అందజేశారు. పర్యావరణహితంగా గణేశ చతుర్థిని జరుపుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, కార్యకర్తలు శ్యామ్ మోహన్, మహేష్ రాజు గౌడ్, శ్రీనివాసరెడ్డి, జె.కె. బాయ్, నరేష్, గణేష్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నీ వెంటనే విడుదల చేయాలి ఏబీవీపీ



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పింజర్ నగర శాఖ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్లు రాక, స్కాలర్షిప్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పరిపాలించిన పది సంవత్సరాలుగా ఉన్న ఫామ్ హౌస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి ఎలకట్టెలించేమీ లేదు. ప్రస్తుతం ఉన్న ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వము అదే రీతిలో పాలన సాగించడం చాలా సిగ్గుచేటు. ప్రజా పాలన పేరుతో ప్రజలకు సేవ చేయకుండా ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తు ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. ఈ సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు 7% కేటాయించి విద్యా వ్యవస్థను అవహేళన చేయడం జరిగింది. ఇటు విడుదల చేయవలసిన 8312 కోట్ల రియంబర్స్మెంట్ బకాయిలను కూడా కనీసం విడుదల చేస్తలేదు . 1200 మంది విద్యార్థుల బలిదానం పైన ఏర్పడిన ఈ తెలంగాణ మళ్లీ విద్యార్థుల ఆక్రందనలకు కారణం అవుతుంది. చిన్న విద్యా సంస్థల నుండి యూనివర్సిటీల వరకు అంతటా విద్యా వ్యవస్థను కూని చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. ఇకనైనా ఈ ఢిల్లీ పెద్దలకు సద్దులు మోసే ప్రభుత్వం చెల్లించకపోతే, ఏబీవీపీ ఎలాంటి కార్యాచరణకైన సిద్ధంగా ఉన్నది.మళ్లి ఈ ఫామ్ హౌస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పెడుతుంది, తస్మాత్ జాగ్రత్త.." అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రియాంక,భాగ్య నగర్ మహానగర్ సభ్యులు లక్కీ,జిల్లా విద్యార్థినుల కన్వీనర్ ప్రసన్న,నగర కార్యవర్గ సభ్యులు జ్యోతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రతిభావంతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

## JCI సికింద్రాబాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జేసిఐ సికింద్రాబాద్ మరియు ఎస్.జె.సి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్పల్లి మల్లికార్జున హాల్‌లో పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో 85% పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3,000 స్కాలర్‌షిప్ ను అందజేశారు. అదేవిధంగా, విద్యార్థులకు గుంప నగేశ్వరరావు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చి కెరీర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి, జెసిఐ సికింద్రాబాద్ బృందాన్ని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థితి సాధించవచ్చని సందేశం ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమాన్ని గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న జెసిఐ సికింద్రాబాద్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 150 వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# మోండా డివిజన్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మోండా డివిజన్‌కు రూ. 2 కోట్లు 70 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు
రెజిమెంటల్ బజార్‌లో రూ. 1 కోటి 7 లక్షల 50 వేలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లో, సోమవారం రూ. 1 కోటి 7 లక్షల 50 వేలతో సిమెంట్ రహదారుల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ చరిత్రలో, గత రెండు విభజనకు ముందు కానీ తరువాత కానీ, ఇంత భారీ స్థాయిలో నిధులు మంజూరైన సందర్భం ఇదే మొదటిసారి అని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నా అభ్యర్థన మేరకు ప్రత్యేక చొరవ తీసుకొని అదనపు నిధులను కేటాయించారు. మోండా డివిజన్‌లో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులకు మొత్తం రూ. 2 కోట్లు 70 లక్షల నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగా రూ. 1 కోటి 7 లక్షల 50 వేలతో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.అలాగే శ్రీ గణేష్ మోండా డివిజన్‌ను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి విషయంలో అగ్రగామిగా నిలపడమే కాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను. గణపతి నవరాత్రుల అనంతరం వారం రోజులపాటు బస్తీలలో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని మరిన్ని అదనపు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు జరిపిస్తానని హామీ ఇచ్చారు. అదనపు నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎమ్మెల్యే గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా, రెజిమెంటల్ బజార్‌లోని గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు శనివారం రోజున స్కూల్ షూస్ పంపిణీ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, టెంపుల్ కమిటీ ఛైర్మన్ అరవింద్ యాదవ్, గౌరి శంకర్, నాయకులు వెంకన్నబాబు, శ్రీనాథ్, బాబురావు ముదిరాజ్, నంది కంటి రవి, బాబూరావు, అజయ్ కుమార్, ధనలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తనకు బోధించిన టీచర్‌కు సన్మానం



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యలను తెలుసుకోవటానికి సందర్శించారు. ఈ సందర్భంగా, ఆ పాఠశాలలోనే ప్రస్తుతం పనిచేస్తున్న సైన్స్ టీచర్ నిర్మల మేడం, పదో తరగతి చదివే సమయంలో గణేష్‌కి బోధించిన ఉపాధ్యాయురాలు అని గుర్తించి, ఎమ్మెల్యే ఆమెను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాలలో తన విద్యార్థులన్ని గుర్తు చేసుకున్నారు. గురువుల ఆశీర్వాదమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

# ఏఎస్ రావు నగర్‌లో మెడికవర్ క్లినిక్స్ గ్రాండ్ ప్రారంభోత్సవం

ఆధునిక సూపర్ స్పెషాలిటీ సేవలతో ప్రజలకు మరింత చేరువ..
ముఖ్యఅతిదులుగా హాజరైన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష మరియు సోమశేఖర్ రెడ్డి మరియు మెడికవర్ హాస్పిటల్ చీఫ్ ఆఫ్ మహేష్ దేగ్లూర్కర్..







**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ లో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్స్ తమ కొత్త మెడికవర్ క్లినిక్స్‌ను ఏఎస్ రావు నగర్, హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి బండారి లక్ష్మా రెడ్డి ఎమ్మెల్యే %--% ఉప్పల్ నియోజకవర్గం, ముఖ్య అతిథి శ్రీమతి సింగిరెడ్డి సిరిషా కార్పొరేటర్ %--% డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్, జిహెచ్ఎంసి వార్డు 2 మరియు ప్రత్యేక అతిథి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లీడర్ %--% ఉప్పల్ నియోజకవర్గం హాజరయ్యారు.ఈ క్లినిక్‌లో కార్డియాలజీ, ఇంటర్నల్ మెడిసిన్, న్యూరాలజీ, పల్మనాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ, ఏఎస్ రావు నగర్‌లో మెడికవర్ క్లినిక్స్ ప్రారంభం చాలా సంతోషకరమైన విషయం. స్థానిక ప్రజలకు సమీపంలోనే నిపుణుల వైద్య సేవలు అందించడానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. మెడికవర్ ఎల్లప్పుడూ అగ్రశ్రేణి ఆరోగ్య సేవలు అందించడంలో ముందంజలో ఉంది అన్నారు. ముఖ్య అతిథి శ్రీమతి సింగిరెడ్డి సిరిషా అన్నారు,మన ప్రాంతంలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా అవసరం. ఏఎస్ రావు నగర్‌లో మెడికవర్ క్లినిక్స్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. ఇది వేల కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు.ప్రత్యేక అతిథి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మెడికవర్ ఆసుపత్రులు ఇప్పటికే ప్రజల్లో విశ్వాసాన్ని పొందాయి. ఈ కొత్త క్లినిక్ ద్వారా ఏఎస్ రావు నగర్ మరియు సమీప కాలనీల ప్రజలు సమీపంలోనే నిపుణుల సేవలు పొందగలరు. ఇది అభినందనీయం అన్నారు.మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చీఫ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ దెగ్లూర్కర్ మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, రోగి స్నేహపూర్వకంగా చేయడం మా దృష్టి. ఈ కొత్త క్లినిక్ ప్రారంభం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన అడుగు అన్నారు.ఏఎస్ రావు నగర్‌లో ప్రారంభమైన ఈ కొత్త క్లినిక్, హైదరాబాద్‌లో కమ్యూనిటీ హెల్త్ కేర్‌ను బలోపేతం చేసే దిశగా మరో ముందడుగుగా నిలుస్తోంది.

# పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి



కలెక్టర్ టి.వినయ్ కృషా?రెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అనునిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృషా?రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీ సమావేశం జరిగింది. పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల ద్వారా పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, ప్రయోజనాల గురించి కలెక్టర్ ఆరా తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, 1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రజిత కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందని అన్నారు. జిల్లాలోని నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, 545 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి, వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని అన్నారు. కాగా, సఫాయి కర్మచారీలు, పారిశుధ్య కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు అర్హులైన వారి పిల్లలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ అమలయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదవశాత్తు పారిశుధ్య కార్మికులు మరణిస్తే బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందేలా చొరవ చూపాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని, బీమా సౌకర్యం, పీ.ఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు. సఫాయి కర్మచారీలు అందరూ ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రవిబాబు, సీ.పీ.ఓ రతన్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రుద్రారం శ్రీ గణేష్ దేవాలయానికి (గణేష్ గడ్డ) పాదయాత్రగా చేరుకున్న "కాట దంపతులు"







**అక్షర విజేత పటాన్ చెరువు :** సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు వారి నివాసం నుండి రుద్రారం లోని శ్రీ గణేష్ (గణేష్ గడ్డ) దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రుద్రారం గ్రామంలోని రామాలయం వద్ద పాదయాత్రలో చేరి, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి రుద్రారం శ్రీ గణేష్ దేవాలయం వరకు పాదయాత్రగా వెళ్లారు. ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పేట రేషన్ డీలర్ల సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు శంకరంపేట మండల డీలర్ అధ్యక్షులు పత్రికా విలేకరులకు తెలుపుతూ ఏప్రిల్ మే జూన్ జూలై ఆగస్టు నెలలు రేషన్ బియ్యం కమీషన్ రానందున ప్రతినెల హమాలీ చార్జీ షాప్ ల కిరాయి అప్పులు చేసి ఇబ్బందులు పాలయ్యాం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 17.200 మంది రేషన్ డీలర్లు ఉన్నారు వెంటనే తెలంగాణ గవర్నమెంట్ డీలర్ ఏ నెల కానెల కమిషన్ చెల్లించే ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పేట మండలంలోని డీలర్ల అధ్యక్షులు పట్లెర పండరి పి వినోద్ కుమార్ నక్క సాయిలు శ్రీనివాస్ గౌడ్ సంగమేశ్వర్ అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

# ఇద్దరూ యువకులను కొట్టి చంపిన స్థానికులు



మాక్లూర్ మండలం ధర్మోరాలో ఘటన.

హత్యలకు అక్రమ సంబంధమే కారణమా?

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ధర్మోరా (ఏ ) గ్రామంలో ఇద్దరూ యువకులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి గ్రామంలో చోటు చేసుకుంది.నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని గౌతమ్ నగర్ కు చెందిన జీలకర్ర ప్రసాద్ పలు చోరీ కేసులలో నిందితుడు. జిలకర్ర ప్రసాద్ అతని స్నేహితుడు ఆదివారం రాత్రి మాక్లూర్ మండలం ధర్మోరా గ్రామంలో తనకు పరిచయం ఉన్న మహిళ ఇంటికి వెళ్లారు. అక్కడ మహిళ సంబంధీకులకు జీలకర్ర ప్రసాద్ కు మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలు రాడ్లు కట్టెలతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో జీలకర్ర ప్రసాద్ అక్కడికక్కడే మ ృతి చెందాడు. అతని స్నేహితుడు రమేష్ ను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. హత్యకు గల కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. ఘటన స్థలాన్ని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తో పాటు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ లు పరిశీలించారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమా లేక మరేదైనా ఉందా అనే అంశంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జీలకర్ర ప్రసాద్ పై చోరీ కేసులతో పాటు ఇతర కేసులు ఉన్నాయి. గతంలో



పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపగా ఎస్కార్ట్ కళ్ళుగప్పి పరారీ అయ్యాడు. ఆనాడు పోలీసుల తుపాకీతో ప్రసాద్ పరారీ కాగా ఆ కారణంగా ఇద్దరు పోలీసులు కూడా సస్పెన్షన్ గురయ్యారు. నగరంలో మోస్ట్ వాంటెడ్ దొంగగా ప్రసిద్ధి చెందిన జిలకర ప్రసాద్ హత్యకు గురి కావడం కలకలం రేపుతోంది.

# కమలాపూర్ మండల కేంద్రంలోనీ ఉన్న సమస్యల పై బీజేపీ బైక్ ర్యాలీ...

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు...

రాక్యాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో

మండల తాసిల్దార్ కు వినతి పత్రం....





**అక్షర విజేత, కమలాపూర్:** మండల కేంద్రం లో గల స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కందుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఆ తర్వాత మండల తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ కమలాపూర్ లో గత ప్రభుత్వంలో అప్పుడు మంత్రిగా పనిచేసినటువంటి ఈటల రాజేందర్ కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు నిరుపయోగంగా ఉన్నాయని కమలాపూర్ మండలం లో ఉన్నటువంటి అర్హులైన నిరుపేదలకు ఆ డబుల్ బెడ్ రూములు వెంటనే కేటాయించాలని, మండల కేంద్రంలో గల బస్టాండ్ ను గత ప్రభుత్వ మొదలుపెట్టినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటివరకు దాని నిర్మాణం పూర్తిగా కాకుండా ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్న వారిని ద ృష్టిలోకి తీసుకోకుండా నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం సరికాదని వెంటనే బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని, కమలాపూర్ నుండి పంగిడిపల్లి కి వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా మారిందని ఆ గ్రామ ప్రజలు దారి గుండా ప్రయాణం చేయడానికి నరకం అనుభవిస్తున్నారని హెచ్పిసిఎల్ గ్యాస్ ప్లాంట్ వాహనాల వల్ల ఆ రోడ్డు అధ్వానంగా మారినది.. కనీసం నడవడానికి కూడా వీలు లేనటువంటి రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ఆ గ్రామ ప్రజలు పడుతున్న బాధను వెంటనే తీర్చాలని,కమలాపూర్ మండల వ్యాప్తంగా రైతు రుణమాఫీ పూర్తి కాలేదు.. వెంటనే దాన్ని పూర్తి చేయాలని, దళిత బంధు 2వ విడతా పూర్తి చేయాలని మండల కేంద్రంలో సమస్యలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను వెంటనే పూర్తి చేయాలని స్థానిక తహసీల్దారుకి వినతిపత్రం సమర్పిస్తూ.. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎండగడుతామని ఈ సందర్భంగ వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

# సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపుపై భగ్గుమన్న వీరపట్నం



బిజెపి రాస్తారోకో, ధర్నాను అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా.

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్థానిక ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘ నాయకులు.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మహేశ్వరం నియోజకవర్గానికి తరలించడానికి నిరసిస్తూ ఇబ్రహీంపట్నంలో భగ్గుమనే రీతిలో నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సమీక ృత రిజిస్ట్రేషన్ కార్యాలయ పేరిట ఇబ్రహీంపట్నం నుండి మంకాల్ కి తరలించే నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్, బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు, వివిధ మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని సమీపంలోని మంఖాలకు తరలిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ భారీ ధర్నా ధర్నా చేస్తుంటే పోలీసులు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు పొడుస్తున్న విధంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించే నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల తీవ్ర స్థాయిలో పోరాటం చేస్తామని గతంలో పాత బస్టాండ్ దగ్గర శంకుస్థాపన చేసినటువంటి భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాన్ని ఉధ ృతం చేసి యావత్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలను ఏకం చేసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమీక ృత రిజిస్ట్రేషన్ కార్యాలయాల నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇబ్రహీంపట్నంలోనే నూతన భవనం నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన అంటూ ప్రజలకు పరిపాలన దూరం చేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంకాలకు తరలించే నిర?యాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలను పెంచే ఆలోచన మానుకొని ఆధునికీకరణ పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించటం సరైనది కాదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం, మంచాల యాచారం మండలాల ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను అందిస్తున్న కార్యాలయాన్ని వేరే ప్రాంతాలకు తరలించొద్దన్నారు. ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ లో అసంపూర్తిగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తక్షణమే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ల ద్వారా వందల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. వ ృద్ధులు, మహిళలు మారుమూల గ్రామాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించకుండా యధావిధిగా కొనసాగించేటట్లు చూడాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కలుపుకొని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి, ఆర్డిఓకి ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఎక్కడికి తరలించొద్దని తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం నుండి 500 మంది డాక్యుమెంట్ రైటర్లు 1000 మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుటుంబాలు రిజిస్ట్రేషన్ ఆఫీస్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. కాబట్టి ఇక్కడనుండి తరలించొద్దని రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బుగ్గరాములు, పంది.జగన్, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, ఆకుల యాదగిరి, కప్పరి అంజయ్య, టేకుల రామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర స్వామి, ఏర్పుల వీరేశం, పోచమని క ృష?, యెలామోని స్వప్న, ప్రభుదాసు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయకుమార్ రజక్, సందీప్, ముత్యాల అనిల్, శశిధర్ రెడ్డి, జనగే శ్రీనివాస్ యాదవ్, పంది మహేందర్ ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, ముత్యాల మహేష్, చెరుకూరి సురేష్, నరసింహ, విగ్నేష్ రాఘవేందర్,గణేశ, యాదగిరి, డాక్యుమెంటు రైటర్స్ అధిల్, అరవింద్ రెడ్డి, వెంకటేష్, నరహరి, ముకేశ్, సతీష్, మహేష్, రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనులను రెవిన్యూపరిశ్రమల శాఖ అధికారులతో పరిశీలించిన



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం మైలారం గ్రామ శివారులోని గుట్టల్లో 187 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ హబ్ లోపరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ఔత్సాహిక పెట్టుబడిదారులు ముందుకురావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.రెవెన్యూ, ఇండస్ట్రీయల్, పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి మైలారం గుట్టపై జరుగుతున్న ఇండస్ట్రియల్ అభివ ృద్ధి పనులను ఎమ్మెల్యే జీఎస్సార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ. మైలారం రెవెన్యూ శివారులోని 204/1 ,205/1 సర్వే నెంబర్ లలో మొత్తం 187 ఎకరాలు భూమి ఉందన్నారు. ప్రభుత్వ భూమి దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు,విద్యాసంస్థలకు స్థలం కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎంపీల సహకారంతో ఈ ప్రాంత అభివ ృద్ధికి ఆహర్నిశలు క ృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతాన్ని టూరిజం, ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఇండస్ట్రీస్ పార్క్ కొరకు 60 ఎకరాల్లో 197 ప్లాట్లు కేటాంచడంజరిగిందన్నారు. స్క్వేర్ ఫీట్ రూ.1600 లకు టెండర్ కూడా త్వరలోనే ఓపెన్ చేసేలా చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారవేత్తలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ కు 40 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయంకు 10 ఎకరాలు, సైనిక్ స్కూల్ కు 20 ఎకరాలు, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కు 15 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే రోడ్డు పనులకు రూ.4 కోట్లు ఖర్చు చేశారని మరో రూ.15 కోట్ల నిధులు సమకూర్చుతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు ఉన్నారు.

# హెల్త్ క్యాంప్ వాల్ పోస్టర్ విడుదల



**అక్షర విజేత క ృష? :** టీయూడబ్లుజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలోని జర్నలిస్ట్ కుటుంబాలకు నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంప్ వాల్ పోస్టర్ ను మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కే.నారాయణరెడ్డి, హెల్త్ కన్వీనర్ సంజీవ్ ప్రకాష్ మాట్లాడుతూ.. ఈ నెల 30 శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు నారాయణపేట పట్టణంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట సహకారంతో హైద్రాబాద్ యశోద ఆస్పత్రి (మలక్ పేట్) వైద్య బ ృందం హాజరై కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజి, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ విభాగాలతో పాటు బీపీ, షుగర్, ఈసిజీ, 2డి ఎకో తదితర సర్వీసులు పొందవచ్చని తెలిపారు. జిల్లా లోని అందరూ జర్నలిస్ట్ లు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర నాయకులు రఘు గణప, జిల్లా నాయకులు రాజేష్ కుమార్, నక్క శ్రీనివాస్, ప్రహ్లాద్, అంజన్ ప్రసాద్, సురేష్ గౌడ్ సులిగం సురేష్, నరేందర్, గురుప్రసాద్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 1 రోజు జైలు శిక్ష

ఐదుగురికి (05) జరిమానా

సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ, ఐపీస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఆరుగురు (06) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు 25-08-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఐదుగురికి (05) కలిపి రూ.6,500 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# న్యూసెన్స్ కేసులో నలుగురికి జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని బస్టాండ్ ఎదురుగా గల శ్రీసాయి మెస్ లో శనివారం అర్ధరాత్రి న్యూసెన్స్ చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించిన నలుగురికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ బి.రఘుపతి తెలిపారు. జంగిటి విశాల్,బజ్జుల్వార్ గోవింద్ ,సందనాల సాయికుమార్,కాలే నవనాథ అనే నలుగురు వ్యక్తులు న్యూసెన్స్ చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించారని తెలిపారు. సిటీ పోలీస్ ఆక్ట్ కింద వారపై కేసు నమోదు చేసి మంగళవారం స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జీ ముందు హాజరు పరుచగా ఒక్కొక్కరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా న్యూసెన్స్ చేస్తూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రేషన్ డీలర్ల కమీషన్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**అక్షరవిజేత మామడ:** ఏప్రిల్ నెల నుండి ఆగస్టు నెలవరకు రేషన్ డీలర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రేషన్ డీలర్లకు రావాల్సిన అయిదు నెలల కమిషన్ బకాయిలు చెల్లించనందున తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల నాయకత్వం ఆదేశాలతో తెలంగాణా లోని అన్ని జిల్లాల్లో ఆయా మండలాల రేషన్ డీలర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డీలర్ల ప్రతీ నెల కమీషన్ జాప్యం లేకుండా అందజేయాలని, పెండింగ్ లో ఉన్న కమిషన్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం కమీషన్ను సకాలంలో చెల్లించకపోవడం వల్ల డీలర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి, మామడ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు షేక్ మౌలానా వివరించారు. తమ సమస్యను పరిష్కరించి త్వరగా కమీషన్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు రామాగౌడ్, చిన్నయ్య, సూర్య ప్రకాష్,మధుకర్ రెడ్డి, రాజారెడ్డి,భూషణ్, జాఫర్, లక్ష్మణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అర్వింద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శ్రీ దుర్గాదేవి ఆలయంలో పూజలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయంలో అధ్యక్షులు అమందు విజయ్ క ృష? ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అమందు విజయ్ క ృష? మాట్లాడుతూ నిజామాబాదు ఎంపీ అర్వింద్ ధర్మపురి నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటూ తెలంగాణ లో ఫైర్ బ్రాండ్ నిలిచారన్నారు. ఎంతో మంది పసి పిల్లల ప్రాణాలు కాపాడుతూ వాళ్ళకి అండగా నిలబడ్డారు అన్నారు. భారతదేశం లో నే ఏ నాయకుడు చేయని పని అర్వింద్ ధర్మపురి నిర్వహిస్తున్నారని, అందులో ముఖ్యంగా బూత్ కార్యకర్తల కోసం సంక్షేమ నిది ఏర్పాటు చేసి ఎంతో మంది కార్యకర్తల కు నేనున్నను అని భరోసా కల్పిస్తున్నారని తెలియజేశారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సుల తో ఎంపీ ఉన్నత స్థానం లో ఉండాలని అమ్మవారి ని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదశివా, ధాత్రిక రాజేందర్, గంగోనె శ్రీనివాస్, దయవార్ గంగాధర్, గంగోనె రాజు, భక్తులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాల బంధువులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్





**అక్షర విజేత కామేపల్లి:-** కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల మధు సోదరుని కుమారుడు పగడాల మనోజ్ కుమార్, కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా నాయకులు జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి పుచ్చకాయల రమణమ్మ, ఖమ్మం నగరానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాసరి నాగయ్య, ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాలకు అఖిల భారత యాదవ మహాసభ నేతలు మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ హాజరైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముచ్చర్ల గ్రామానికి చెందిన సిరిపురం లలితమ్మ, కూతురు వివాహం జరిగి అప్పగింతలు అయ్యే సమయంలో గుండెపోటుతో మరణించిన అబ్బాస్ పురం గ్రామానికి చెందిన బానోతు కళ్యాణి, మరియు బారుగూడెం శ్రీ సిటీ వద్ద ఈరోజు జరిగిన బొడ్డు లక్ష్మయ్య దశదినకర్మ కార్యక్రమాలలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. మ ృతుల కుటుంబాలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గూదే భద్రయ్య, దేగల ఉపేందర్, రామారావు, ఏపూరి లలితాదేవి వీరబాబు, మాదాల లింగయ్య సుశీల, బుచ్చయ్య నల్లపునేని వినోద రావు, ధరావత్ లాలు ధరావత్ రవి, కుమార్, తేజమరియు తదితరులు పాల్గొన్నారు.

# వురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం

ప్రముఖ కవి మాల్యశ్రీకి భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం ప్రదానం.కథల, కవితల సంకలనాలు ఆవిష్కరణ

బాల కథలకు, కవులకు, విజేతలకు నగదు పురస్కారాలు అందజేత

వురిమళ్ల సునంద సాహిత్య సేవ అద్వితీయం

ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు





**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ వురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ వురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ పోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలక ృష?మూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకరి?, మూర్తి శ్రీదేవి, విశ్మైక ప్రసంగిస్తూ వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. వురిమళ్ల పౌండేషన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమల్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది. పురస్కారాలు ప్రదానం ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిథుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, కవయిత్రి తాళ్ళూరి లక్ష్మీ, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు, కోండ్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర అభివృద్ధి పథంలో పల్లెలు

పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి నియోజకవర్గంలో బిక్నూర్ మండలం 20 లక్షల రూపాయలతో బిక్నూర్ రైల్వే స్టేషన్ గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన,కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 60 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ఇండ్ల పనుల ప్రారంభం, ఆహార భద్రత కార్డులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందరరేగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలు గాలికి వదిలేసారని,10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దోపిడి తప్ప అభివ ృద్ధి ఊసే లేదన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు చెప్పుకుందామంటే నాయకుల జాడే కనపడలేదన్నారు. ఎవరైనా సమస్యలు చెప్పుకుందామంటే లంచాలతో బెదిరింపులతో సమాధానం చెప్పేవారన్నారు. బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు రాలేదని, పేదలకు ఇల్లు రాలేదని, బిఆర్ఎస్ నాయకులు మాత్రం లక్షాధికారులు అయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని వారి అభ్యున్నతికి క ృషి చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వారికోసం అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందిరమ్మ కలలను సహకారం చేస్తూ ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదని ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా చూస్తున్నమన్నారు. అప్పులు చేసి ఆసుపత్రి పాలైన వారికి కూడా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందివ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి ఆసరాగా నిలుస్తుందని తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నామని, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్, 500 కే వంట గ్యాస్, ఉచితంగా నిరుపేదలకు సన్న బియ్యం చౌక ధర దుకాణల ద్వారా అందిస్తున్నమన్నారు. మహిళా సంఘాలకు మహిళ సమైక్యలకు పెద్ద ఎత్తున నిధులు అందిస్తూ వాళ్లను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పేదలకు వైద్యం కొరకు 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్నామన్నారు.

# స్నేహ సొసైటీ విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నారు

## లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్నేహ సొసైటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ఎంతో అభివ ృద్ధిని సాధిస్తున్నారని లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ అన్నారు. నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్, దివ్యాంగుల పాఠశాలలో అందుల ప్రత్యేక పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ నేనొక దివ్యాంగురాలి తల్లిగా చెబుతున్న స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలల్లో, దివ్యాంగులకు మంచి సేవలు అందుతున్నాయని వారు మానసికంగా, సాంస్క ృతికంగా, విద్యా పరంగా అన్ని రంగాల్లో ఎంతో అభివ ృద్ధిని సాధిస్తున్నారన్నారు. కళ్ళు ఉండి తెలివి లేని వారు, తెలివి ఉండి కళ ్ళ లేని వారికి, విద్యను అందిస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు జ్యోతి సిద్దయ్య లకు ఆమె అభినందనలు తెలిపారు. అందుల ప్రత్యేక పాఠశాలలో అంద విద్యార్థులు తమ అదుతేమైన గాత్రంతో ఆలపిస్తున్న పాటలు ఎంతో మధురంగా ఉన్నాయని, అందరినీ ఆకట్టుకుంటున్నాయని ఆమె కొనియాడారు. దివ్యాంగుల స్వయం సమ ృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను పోషిస్తున్న సిద్దయ్య జ్యోతిలు నిజంగా అభినందనీయులు అన్నారు. అందులు అన్ని రంగాల్లో అభివ ృద్ధిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ అంధుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతున్నారని ముఖ్యంగా సైన్స్ లో జాతీయస్థాయిలో అంధ విద్యార్థి పాల్గొన్నదని, చెస్ లో రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల అంద విద్యార్థులు బంగారు పతకాన్ని, వెండి పతకాన్ని సాధించారని అదేవిధంగా సాంస్క ృతిక కార్యక్రమాలలో, యోగాలో అంధ విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తున్నారని ఆయన తెలిపారు. గత సంవత్సరం అందులో పాఠశాల విద్యాశాఖ ద్వారా గుర్తింపు పొంది అందులకు సేవల ను అందిస్తుందని, ఇప్పటివరకు తమ పాఠశాలలో చదువుకున్న 30 మంది అంధ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన తెలిపారు. అందుల కోసం ఇంకా తమ సేవలను విస్త ృత పరుస్తామని ఆయన తెలిపారు. అంధ విద్యార్థులు సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ సభ్యులు సుధా, ఉపాధ్యాయురాలు, అబ్రహం, ఇస్రాత్ బేగం తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ ప్రాజెక్టు కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల సాధనకై జంగ్ సైరన్ మోగించాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉద్యోగుల హక్కుల సాధన కొరకై జంగ్ సైరన్ మోగించాల్సిన అవసరం ఉందని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నా శెట్టి సుమన్ కుమార్ అన్నారు. సోమవారం టీఎన్జీవోస్ ఐడిఓసి కార్యాలయంలో టీఎన్జీవోస్ జిల్లాస్థాయి అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి ఏర్పడిన జాప్యం అనిచ్చితిని తొలగించుటకు 206 భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసి సమక్షంలో ఇటీవల టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా ఎస్ఎం హుస్సేని (ముజీబ్), ఇతర రాష్ట్ర జేఏసీ నాయకుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కొరకై జంగ్ సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఉద్యమ కార్యాచరణను తెలుపుతూ సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహదినంగా భావించి, ఆరోజున ఆయా జిల్లాల ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో ఐడిఓసి కార్యాలయలలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం హైదరాబాద్ లలిత కళాతోరణం లో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీపీఎస్ అంతం కొరకు ఏర్పాటుచేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని, ఉద్యోగుల హక్కుల సాధన కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా బస్సు యాత్ర గా సెప్టెంబర్ 11వ తేదీన జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న జేఏసీ రాష్ట్ర నాయకులను సాధారంగా ఆహ్వానం పలకాలన్నారు. ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో, నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి ఉద్యోగి ఉద్యమ స్ఫూర్తితో విచ్చేసి, కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సోమవారం జరిగిన టీఎన్జీవో జిల్లా అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఉద్యోగులను ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ సమాయత్త పరిచారు. సమావేశానంతరం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా నాయకత్వం చేపట్టబోయే ఉద్యమ కార్యాచరణకు మేము సైతం సైనికుల్లా ఉద్యమించుటకు సంసిద్ధంగా ఉన్నామని, అన్ని ఫోరమ్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తెలిపారన్నారు. ఈ సమావేశంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి,ఎస్ అండ్ ఎల్ ఆర్ స్పెషల్.యూనిట్ అధ్యక్షులు సూర్యప్రకాష్ ,ఎస్ఆర్ఎస్పి యూనిట్ కార్యదర్శి సాయి క ృష?, నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అతిక్ అహ్మద్, బి.శ్రీనివాస్, పురుషోత్తం, శివకుమార్, మంజుల, జాఫర్ హుస్సేన్, మహేందర్, విశాల్, పార్థసారథి, శ్రీరాములు, గంగరాజు, ఇందిర, రాజేశ్వర్, ప్రకాష్, విజయలక్ష్మి, సునీల్, స్వామి, సంధ్యారాణి, శ్రీప్రియ, రాజ్ కుమార్,సురేష్ ,తిరుపతి, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, క్లాస్ ఫోర్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# జైన్ సాధ్వుల ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్యే శ్రీగణేష్





జైన్ కమ్యూనిటీ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శ్రీ జైన్ స్వేతాంబర్ తేరాపంతి సభ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి రాజరాజేశ్వరీ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న 8 రోజుల ఉపవాస దీక్షలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై జైన్ సాధ్వీలు డాక్టర్ గవనేషశ్రీ, మేరు ప్రభ, మయాంక్ ప్రభ, దక్ష్ ప్రభ ల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తేరా పంత్ సభ కమిటీ వారు ఎమ్మెల్యేకి తేరాపంత్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, తేరాపంత్ కమ్యూనిటీకి రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ లో ప్రాతినిధ్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. వినతిపత్రాన్ని అందుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు సంకి రవీందర్, తేరా పంత్ కమిటీ సభ్యులు సుశీల్ సంచేత్, హేమంత్ సంచేత్, ముఖేష్ చౌరాడియా, ప్రకాష్ భాటియా,బాబూలాల్ బేథ్ గార్లు పాల్గొన్నారు

# మట్టి గణపతయే-మనస స్మరామి

ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ.

మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణ సమతుల్యత కాపాడుదాం.

బిఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పర్యావరణ సమతుల్యత కాపాడాలనే ఒక మంచి ఆలోచనతో రసాయనాల ద్వారా తయారుచేసే విగ్రహాలను కాకుండా సమస్త జీవరాశికి ఎటువంటి నష్టం కలగకూడదనే మంచి ఆలోచనతో దాదాపుగా 15 వందల వినాయక విగ్రహాలను బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఓం చౌరస్తా వద్ద బూడిద రామ్ రెడ్డి వివిధ గ్రామాల ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, సీఐ మహేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందరరేగా బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ మట్టి గణపతిని వాడడం వల్ల పర్యావరణానికి చాలా ఉపయోగాలు ఉన్నాయని, మట్టి గణపతిని సహజమైన బంకమట్టితో తయారు చేయడం వలన నీటిలో నిమజ్జనం చేసినప్పుడు ఎలాంటి కాలుష్యం లేకుండా సులభంగా కరిగిపోతాయి. రసాయన పదార్థాలతో తయారుచేసిన భారీ విగ్రహాలు ఉపయోగించడం వల్ల నిమర్జనం చేసినప్పుడు అవి నీటిలో కరిగి చెరువులు, నదులు, కాలువలు కలిసితమై నీటిలో బ్రతికే చేపలు, జలచరాలకు తీవ్రమైన హానిని కలిగిస్తాయని, అంతేకాకుండా వాతావరణ కాలుష్యాన్ని కలిగించి మానవ మనుగడకు ప్రమాదం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి, ఎస్ఐ సాయినాథ్, ఎస్ఐ చందర్ సింగ్, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పరగూడ ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డి, పెత్తుల మాజీ సర్పంచ్ సామల శ్రీనివాసరెడ్డి చిలుకల యాదగిరి, మడుపు గోపాల్, గొరిగి రమేష్, మంగ ఐలేష్ , బూడిద జన్మన్ రెడ్డి రామ్ రెడ్డి, గుడ్డేటి శేఖర్ యాదవ్, ఎలుగా పెల్లి శ్రీరాములు, చంటి, కొండ్రు రవి, బోసుపల్లి హరిక ృష?, మడుపు వివేకానంద, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి




ఏబీవీపీ వికారాబాద్

జిల్లా కన్వీనర్ హరీష్ రావు డిమాండ్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. సోమవారం ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు సోమవారం ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయనీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు.డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయనీ , కళాశాలలు సర్టిఫికెట్స్ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకోస్తామని చేప్పి అధికారంలోకి వచ్చాక విద్యారంగం గురించి పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రమే విద్యార్థులుబిగుర్తుకు వస్తారని రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడనీ అన్నారు. హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనీ, రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యారంగంలో అన్ని సమస్యలే ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రి గా వుండి విద్యారంగంలో వున్న సమస్యలన్నింటినీ గాలికి వదిలేసారని ఆవేదనను వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన నిద్ర నుంచి మేల్కొని విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ హరీష్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, మహేష్, సాయి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర అభివృద్ధి పథంలో పల్లెలు







పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి నియోజకవర్గంలో బిక్నూర్ మండలం 20 లక్షల రూపాయలతో బిక్నూర్ రైల్వే స్టేషన్ గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన,కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 60 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ఇండ్ల పనుల ప్రారంభం, ఆహార భద్రత కార్డులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందరరేగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలు గాలికి వదిలేసారని,10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దోపిడి తప్ప అభివృద్ధి ఊసే లేదన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు చెప్పుకుందామంటే నాయకుల జాడే కనపడలేదన్నారు. ఎవరైనా సమస్యలు చెప్పుకుందామంటే లంచాలతో బెదిరింపులతో సమాధానం చెప్పేవారన్నారు. బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు రాలేదని, పేదలకు ఇల్లు రాలేదని, బిఆర్ఎస్ నాయకులు మాత్రం లక్షాధికారులు అయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వారికోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందిరమ్మ కలలను సహకారం చేస్తూ ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదని ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా చూస్తున్నమన్నారు. అప్పులు చేసి ఆసుపత్రి పాలైన వారికి కూడా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందివ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి ఆసరాగా నిలుస్తుందని తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నామని, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్, 500 కే వంట గ్యాస్, ఉచితంగా నిరుపేదలకు సన్న బియ్యం చౌక ధర దుకాణల ద్వారా అందిస్తున్నమన్నారు. మహిళా సంఘాలకు మహిళ సమైక్యలకు పెద్ద ఎత్తున నిధులు అందిస్తూ వాళ్లను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పేదలకు వైద్యం కొరకు 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్నామన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం







యువత క్రీడలలో పాల్గొనాలి

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్ కుమార్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** యువత క్రీడలను ఆడాలని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్ కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందరరేగా చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గెలుపు ఓటమికి నాంది అని, మనం జీవితంలో ఓడిపోతేనే గెలుపు మజా ఏంటో తెలుస్తుందని ఆయన అన్నారు. కిరాక్ బాయ్స్ వికారాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎం వి పి ఎల్ సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముసిందని అన్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఈ సందరరేగా విజేతలకు బహుమతులు అందజేశారు. జూలై 20న ప్రారంభమైన ఈ టోర్నమెంట్లో మొత్తం 6 జట్లు పాల్గొనగా నెల రోజుల పాటు 40 మ్యాచులు నిర్వహించారు.ఈ సందరరేగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని అన్నారు. ఒక జట్టు గెలవడానికి, ఒక జట్టు ఓడిపోవడానికి పెద్ద తేడా ఏమీ ఉండదనీ ,చిన్న చిన్న కారణాలవల్లే ఒక్కోసారి ఓటమిపాలైనప్పటికీ ఆ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరోసారి గెలుపు దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. మనిషి జీవితంలో కూడా గెలుపు ఓటములు సహజం అన్నారు. మరీ ముఖ్యంగా నేటి యువత డ్రగ్స్ కు బానిసగా మారుతున్నారని, అలాంటి వారు మన స్నేహితులు, చుట్టుపక్కల ఎవరు ఉన్నా వారికి డ్రగ్స్ వల్ల వచ్చే సమస్యలను తెలియజేసే బాధ్యత మన అందరిపై ఉంది అన్నారు. ముఖ్యంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ ను అత్యంత సమర్థవంతంగా, క్రీడాసూర్తితో నిర్వహించిన కిరాక్ బాయ్స్ టీమ్ అభినందనీయులు అని అన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్ మొదటి విజేతగా నిలిచిన లైబ్రరీ క్రికెట్ క్లబ్ టీమ్ కు అలాగే రన్నరప్ గా నిలిచిన కొత్తగడి జట్లకు రమేష్ కుమార్ ట్రోఫీలు అందజేశారు. టోర్నమెంట్లో పాల్గొన్న అన్ని జట్లకు చెందిన ఆటగాళ్లకు మెడల్స్ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ మైనారిటీ ఇన్చార్జి సరారాజ్, నాయకులు టైగర్ కృష్ణ?, అశోక్, టోర్నమెంట్ ఎంపైర్లు, వివిధ టీమ్ ల కెప్టెన్లు, ఆటగాళ్లు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ నాయకులు నూకం జంగయ్య మృతి

నివాళులు అర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

జంగయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జంగయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని చెప్పారు, ఈ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండెపోటు కారణంగా మరణించిన జంగయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష?వర్ధన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య, నాయకులు కావలి బుగ్గరాములు, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, చెరుకు నర్సింహా, బుట్టి కృష?, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, ఎన్నిదుల సురేష్, ఆర్ల బీరుమల్లేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, నూకం బాలరాజు, భాస్కర్, రైనా రాయుడు, చీమర్ల గణేష్, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వ శక్తి ఐక్యతకు ప్రతీక వినాయక చవితి

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.



**అక్షర విజేత ఖమ్మం:-** భద్రపద శుద్ధ చతుర్థి సందరరేగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణాల నుండి పల్లెల దాకా గణపతి మండపాలు వెలసి, భక్తి ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తులు మోదకాలు, లడ్డూలు, నైవేద్యాలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందరరేగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, “వినాయక చవితి కేవలం పూజా పర్వం కాదు, హిందుత్వ ఆత్మకు, సామాజిక ఐక్యతకు ప్రతీక” అని అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి శుభారంభానికి అవసరమని, ఈ పండుగ మన వ్యక్తిగత భక్తిని మాత్రమే కాకుండా సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తుందని వివరించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ, మండపాలు కేవలం పూజా వేదికలు మాత్రమే కాకుండా, సమాజం కలిసే వేదికలని స్పష్టం చేశారు. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, విద్యార్థుల కోసం పోటీలు వంటి సేవా కార్యక్రమాలు వినాయక చవితి అసలు మహత్తును తెలియజేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. యువత ఈ ఉత్సవాల ద్వారా సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో గణేశ ఉత్సవాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేసిన కోటేశ్వరరావు, బాలగంగాధర తిలక్ ప్రజలను ఏకం చేయడానికి గణేశ ఉత్సవాలను వేదికగా మార్చారని, అదే సూర్తే నేటి తరానికి అవసరమని అన్నారు. “గణపతి బప్పా మోరియా అనే నినాదం కేవలం భక్తి ఘోష మాత్రమే కాదు, ఇది మన సాంస్కృతిక గర్వం” అని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేస్తూ, మట్టి గణేశ విగ్రహాలకు ప్రాధాన్యత పెరగడం హర్షణీయమని, “ప్రకృతిని కాపాడటం కూడా గణపతి ఆశీస్సులు పొందే మార్గమే. మట్టి నుంచి పుట్టి మట్టిలో కలిసే గణేశ విగ్రహాలు నిజమైన సాంప్రదాయ ప్రతీకలు” అని పేర్కొన్నారు. చివరగా కోటేశ్వరరావు ఆకాంక్షిస్తూ, “మన జీవితంలో విఘ్నాలు తప్పవు. కానీ వాటిని తొలగించేది మన విశ్వాసం, మన ఐక్యతే. వినాయకుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోవాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి పట్టణం సమైక్యతతో ముందుకు సాగాలి” అని అన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా జీపీఏ డాక్యుమెంట్ రద్దు

ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్ నిర్వాహకం




**అక్షర విజేత, ఆర్మూర్ :** రిజిస్ట్రేషన్ల శాఖ సంస్కరణలు తీసుకుంటున్నా సబ్ రిజిస్ట్రార్ల తీరు మాత్రం మారట్లేదు. ఇటీవల ఇటేవల పలువురు సబ్ రిజిస్ట్రార్లు ఏసీబీకి చిక్కారు. మరికొందరు ఇష్టారాజ్యంగా డాక్యుమెంట్లు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఇంకొందరైతే అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఓ డాక్యుమెంట్ క్యాన్సిలేషన్ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది.ఆర్మూర్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి 2024లో 4,350 గజాల తన స్థలాన్ని ముగ్గురు వ్యక్తులకు జీపీఏ చేశాడు. దాదాపు రూ. నాలుగైదు కోట్లు విలువల చేసే ఈ స్థలాన్ని ముగ్గురు వ్యక్తులు జీపీఏ చేసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. సదరు జీపీఏ డాక్యుమెంట్ తాజాగా ఉన్నఫలంగా రద్దయ్యింది. ఈ విషయమై ముగ్గురు హక్కుదారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి ఆరాతీయగా అసలు విషయం తెలిసి షాక్ కు గురయ్యారు. హక్కుదారులు లేకుండానే క్యాన్సిలేషన్.. రిజిస్ట్రేషన్ల శాఖ నియమ నిబంధనల ప్రకారం.. ఏదైనా డాక్యుమెంట్ ఒకసారి రిజిస్ట్రేషన్ జరిగితే తిరిగి ఇష్టారాజ్యంగా కాన్సిలేషన్ చేయడానికి వీలుండదు. అమ్మిన వారు, కొన్న వ్యక్తులు ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. సబ్ రిజిస్ట్రార్లు, ఆపై స్థాయి అధికారులకు సైతం క్యాన్సిలేషన్కు సంబంధించి ఎలాంటి అధికారాలు లేవు. కానీ, ఆర్మూర్ కార్యాలయంలో మాత్రం సబ్ రిజిస్ట్రార్ మహేందర్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా జీపీఏ డాక్యుమెంట్ను క్యాన్సిల్ చేయడం అక్రమానికి అద్దం పడుతోంది.ఈ ఏడాది జులై 5వ తేదీన బుక్ 1లో నమోదు చేసి డాక్యుమెంట్ నంబరు 4205/2025 పేరిట భూమి క్యాన్సిలేషన్ జరిగినట్లు దస్తావేజు పూర్తి చేశారు. నిజానికి గతంలో బుక్ 1లో వివరాలు నమోదై జీపీఏ హక్కులు కలిగి ఉన్న వారు లేకుండానే.. కేవలం గతంలో జీపీఏ చేసిన వ్యక్తితో క్యాన్సిలేషన్ చేయడం గమనార్హం. ఈ విషయమై సంబంధిత వ్యక్తులు కార్యాలయంలో ఆరాతీసినా, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. స్థానిక కాంగ్రెస్ నేత అండతోనే ఈ తంతు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయం బయటకు పొక్కకుండా పెద్దఎత్తున నగదు చేతులు మారినట్లు సమాచారం. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ వ్యవహారంపై సత్వరమే చర్యలు తీసుకోవాల్సిన డీఐజీ కార్యాలయం అధికారులు సైతం ముడుపులు తీసుకుని మౌనం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇంతకీ వ్యవహారం రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ వరకు వెళ్లిందా..? లోలోపలే తొక్కిపెట్టారా..? అన్నది అంతుచిక్కని విషయం.

# జనాబ్ గియాస్ఉద్దీన్ బాబుఖాన్ కన్నుమూత



**అక్షర విజేత ఖమ్మం :** జనాబ్ గియాస్ఉద్దీన్ బాబుఖాన్ ఇక మన మధ్య లేరు. ఆగస్టు 25న ఆయన ఏ ఐ జి హాస్పిటల్, గచ్చిబౌలీలో తన చివరి శ్వాస విడిచారు. అబ్దుల్కరీమ్ బాబుఖాన్ కుమారుడు మరియు బషీర్ఉద్దీన్ బాబుఖాన్ సోదరుడు జనాబ్ గియాస్ఉద్దీన్ బాబుఖాన్ ఒక గొప్ప సంస్కర్త (ర్ఫార్మర్)గా ప్రసిద్ధి పొందారు. ఆయన హైద్రాబాద్ జకాత్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు బాబుఖాన్ చెరిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడిగా వ్యవహరించి, కేవలం హైదరాబాద్లోనే కాదు, భారతదేశమంతటా ఒక విద్యా మరియు సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చారు. ఆయన వేలాది పేద విద్యార్థులు, ప్రతిభావంతులు ఉన్న విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించి, ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పించారు. తన 32 ఏళ్ల దాతృత్వ సేవల్లో ఆయన లక్షలాది పేదలకు ఆర్థిక సహాయం చేశారు. కెస్రా, చెరూకుపల్లి, బొడ్డు పల్లె, యువత బిడ్డల పునరావాస కేంద్రాలు వంటి గ్రామాలలో అనేక పాఠశాలలు, హాస్టళ్లను ప్రారంభించారు. ఆయన సహాయంతో అనేక పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు. ఆయన ప్రారంభించిన ఐడియల్ సిస్టర్స్ రెసిడెన్షియల్ స్కూల్, బహదూర్పురా, హైదరాబాద్ మరియు ఇంటర్నేషనల్ స్కూల్, షేఖ్పేట నేడు తెలంగాణ ప్రభుత్వ విద్యా చరిత్రలో ఒక ప్రధాన అధ్యాయం అయ్యాయి. విద్యా మరియు సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

మట్టి వినాయకులను తయారుచేసిన పిఎం శ్రీమోడల్ విద్యార్థులు







**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో జాతీయ పర్యావరణ పరిరక్షణ ఎన్ఎస్ పి సి లో భాగంగా ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశానుసారం పర్యావరణాన్ని కాపాడడానికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయన రంగులు వాడితే జరిగే కలుషితాన్ని,నష్టాలను తెలుపుచూమట్టి వినాయక విగ్రహాల తయారీ ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే మట్టి వినాయకుల విగ్రహాలను తయారుచేసి మట్టి వినాయకులను పూజిద్దాం, పర్యావరణాన్నికాపాడుదామని ప్రధానోపాధ్యాయులు తిరుపతి అన్నారు.ఈకార్యక్రమంలోవిద్యార్థులుఉపాధ్యాయులు , ఇతర సిబ్బంది చాలా చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వినాయకుల విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు.ప్రథమ బహుమతి బైపిసి రెండవ సంవత్సరం ,ద్వితీయ బహుమతి 6 వ తరగతి,తృతీయా సీఈసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు అందించడం జరిగింది. ఎన్ఎస్ పిసి ప్రాజెక్ట్ లో భాగంగ విద్యార్థులచే మొక్కలు నటించి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఈ తిరుపతి తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా పరిధిలో ని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సోమవారం సూభాష్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,బోపన్నపల్లి సుధాకర్ రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి,ఆకారపు అరుణ్,తెల్కల మోహన్ రెడ్డి, రమేష్ నాయక్,సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలి

మణికొండ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్కరకు రాని కేబుల్ వైర్ లను మున్సిపల్ అధికారుల అనుమతితో తొలగించారా లేదా తెలియ పరుస్తూ బాధ్యత లేకుండా వాటిని ఎక్కడివి అక్కడనే వేసి ఉంచడం వారికి నోటీసులు జారీచేశారా లేదా కూడా తెలియపరుస్తూ ఇట్టి వైర్ల వలన ప్రతి కాలనీ లోని చిన్నా పెద్ద రోడ్డులన్నీ రహదారి బాటసారులకు, వాహన దారులకు, వ్యాపారస్తులకు వ్యాపార కుడళ్ళకు వస్తూ సామగ్రి ఖరీదు చేయటానికి వచ్చే ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నందు వలన ఈ విషయమై సంబంధిత అధికారులతో వైర్ లను తొలగింప చేయాలని లేదా ప్రత్యేకించి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ప్రజా సౌకర్యార్థం రోడ్డులపై ఉన్న కేబుల్ వైర్ లను ప్రజల హితం కోరి సంస్థ పనివారితో తొలగింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, సుమన్, కందాడ ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, శ్రీధర్, భాను చందర్, సుమనళిని, తిరుపతి, హుసేన్, శ్రీనివాస్, గోపి, శ్రవణ్ తది తరుల ఆధ్వర్యంలో సోమవారం రోజున మణికొండ మునిసిపాలిటీ కమిషనర్ అందుబాటులో లేనందు వలన అధికారీ మేనేజర్ శ్రీధర్ ను కలసి వినతి పత్రం అందజేశారు.



Bharatha Rashtra Samithi
Manikonda Muncipality, Gandipet Mandal, R.R. District
Plot no: J4, Road no.5 C/E, Panchavati colony, Manikonda - 500089

Dated the 25th August, 2025

To
The Municipal Commissioner,
Manikonda Municipality,
MANIKONDA - 500089.

Sir,

Sub:- Upkeep of Roads and Streets – Urgent removal of Cables cut by TGSPDCL lying everywhere – Request – Regarding

Hope you are aware that the TGSPDCL is cutting the ISPs cables tied to electrical poles and these cables are lying everywhere causing lot of inconvenience to the pedestrians and two wheelers. In this connection it is submitted that

1. It is the primary responsibility of the Municipality for upkeep of the roads and streets tidy.
2. While laying the cables by ISPs, whether they took the permission from the Municipality. If yes, it is your responsibility to clear the cables lying on the roads/street. If not, please serve notice to the ISPs for unauthorized laying cables in the Municipality.
3. Since, this is a civic issue, either you please arrange to clear the cables lying on the roads/streets or address the TGSPDCL for clearing the same urgently. But as a responsible Municipality to upkeep the roads/streets, can't remain silent.
4. Please react immediately without further loss of time.

Thanking you,
Yours sincerely,

(M.SUMAN)
General Secretary (Youth Wing)

(SANGAM SRIKANTH)
President (Youth Wing)

# నల్ల చెరువు కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలి- రజిత పరమేశ్వర్ రెడ్డి

### అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ని నల్ల చెరువు సమీపంలోని కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కొలనును శుభ్రం చేయడంతో పాటు కొత్త నీటితో నింపాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా సౌకర్యాలను కల్పించాలన్నారు. సోమవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి ,మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన పనులను గురించి సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల్లా గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ ,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ,ట్రాఫిక్ సి ఐ నాగరాజు ,శానిటేషన్ డి ఈ చందన ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,తెల్కల మెహన్ రెడ్డి, లింగంపల్లి రామక ృష?,సల్లా ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,జనగాం రామక ృష?,బుసం రఘునాథ్ రెడ్డి,గౌరిగే మహేష్, మంద మురళీక ృష? రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, అల్వాల భాస్కర్,వర్కల మధన్ గౌడ్,తోకట రాజు, బకారం అరుణ్,కాటేపల్లి విజయ్ గుప్తా, సతీష్ గౌడ్, నాగూర్ బాషా,చింతకింది శ్రీనివాస్,మల్లికార్జున,ప్రశాంత్ రెడ్డి,బట్కర్ కుమార్, రంగుల శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పై దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**అక్షర విజేత, ఆలూర్ :** రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీ పై పరికరాల దరఖాస్తుల స్వీకరణ నేటి నుంచి ప్రారంభమైందని ఆలూరు వ్యవసాయ అధికారి రాంబాబు తెలిపారు. జిల్లాకు మొత్తం 6,742 యూనిట్లు కేటాయించగా, మొదటి విడతగా రూ.1.67 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ పథకం కింద 11 రకాల వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ వర్తించనుందని చెప్పారు. ఐదు ఎకరాలలోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ లభించనుంది.దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు పట్టాపాస్బుక్, ఆధార్ జిరాక్స్ సమర్పించాల్సి ఉంటుంది. గతంలో లబ్దిపొందని రైతులకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఈ పథకం కింద బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్లు, సీడ్ డ్రిల్లులు, నాగాండ్లు, గడ్డి కటర్లు, పవర్ టిల్లర్లు, వితనాలు నాటే యంత్రాలు, గడి కట్టలు చేసే పరికరాలు అందుబాటులో ఉంటాయి అని ఎంపికైన లబ్దిదారులు పరికరాలు సరఫరా చేసే కంపెనీ పేరుతో డీడీ తీసుకురావాలని వ్యవసాయాధికారి రాంబాబు సూచించారు.

# రహదారిపై గుంతలు పూడ్చండి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నుండి బోధన్ వెళ్లే ప్రదాన రహదారిలో గుంతలు పడి ప్రమాదకరంగా మారినాయని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. సారంగపూర్ 13వ డివిజన్ పరిధిలో రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. 13 డివిజన్ పరిధిలోని నిజామాబాద్ నుండి బోధన్ రోడ్లో చాల చోట్లు రోడ్డపై గుంతలు పడి వాహనాదారులకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. గతంలో తాత్కాలికంగా వేసిన రోడ్డు కంకరతేలి చెడిపోయయని, దీనికి ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు., ఈ రోడ్డు ను నాలుగు లైన్ల రోడ్డు గా వేయుటకు నిదులు మంజూరు అయిన పనులు ప్రారంభించడం లేదన్నారు. వెంటనే ఈ రోడ్డు నాలుగు లైన్లు రహదారిగా వేయాలని, రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని కోరుతున్నామన్నారు.

# కేజీబీని తనిఖీ చేసిన జి సి డి ఓ తులసి





**అక్షర విజేత ఎర్రుపాలెం :** మండల కేంద్రమైన స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిని తులసి విజిట్ చేశారు. అనంతరం ఎస్ ఓ సరితతో కలసి కళాశాలను కలయ తిరిగారు.మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశం పొందిన నూతన విద్యార్థినిలకు బెడ్ షీట్లను అందజేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ సమస్యలు ఏమైనా ఉన్నాయా? విద్య బోధన్ ఎలా ఉందని అడిగి ఆరా తీశారు. గుత్తేదారుని పనుల విషయమై ఎప్పుడు మొదలు పెడుతున్నారని ప్రశ్నించారు. కళాశాలకు సంబంధించిన అన్ని దస్త్రాలను తనిఖీ చేశారు.ఇన్చార్జిని కుక్కల క ృష?వేణి నీ అడ్మిషన్ విషయాలను అడిగి తెలుసుకొని తగు చూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కె జి బి వి ఉపాధ్యాయనీయులు, సిబ్బంది పాల్గొన్నారు

# వినాయక చవితి ఉత్సవాలకు ముస్తాబైన కాప్రా ప్రెస్ క్లబ్



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక చవితి ఉత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబయింది, కావున ఈ ప్రెస్ క్లబ్ లో దాదాపు 100 మంది ప్రెస్ రిపోర్టర్లు ఉంటారు ప్రతి సంవత్సరం ఈ రిపోర్టర్లు అందరు కలిసి క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుంది. అయితే ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వినాయక చవితి ఉత్సవానికి ముస్తాబు చేశారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి విభేదానికి చోటు ఇవ్వకుండా కలసి మెలిసి ఉండడంలో కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ముందుంటారు.

# వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ










### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి.
### ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి
### ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు
### నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం పై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రెయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర? సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న క ృష?, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురిపై ర్యాగింగ్ కేసు నమోదు







### ఆరు నెలల పాటు సస్పెన్షన్.

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మెడికల్ కాలేజీలో జరిగిన ర్యాగింగ్ పై చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎంబీబీఎస్ విద్యార్థి రాహుల్ ను ర్యాగింగ్ చేసిన ఐదుగురిపై వన్ టౌన్ పిఎస్ లో కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీలో ఇంట్రన్స్ విద్యార్థులుగా కొనసాగుతున్న ఐదుగురిని ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. మెడికల్ కాలేజ్ కు సంబంధించిన హాస్టల్లోంచి వారిని శాశ్వతంగా తొలగించారు. ఈ మేరకు నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ పై అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ర్యాగింగ్ కు పాల్పడిన ఐదుగురు సీనియర్ విద్యార్థులపై చర్యలు చేపట్టారు. మొదట్లో మొత్తం 15 మంది సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ర్యాగింగ్లో ఐదుగురు విద్యార్థులు కీలక పాత్ర పోషించడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మిగిలిన 10 మంది ర్యాగింగ్లు ప్రధాన భూమిక నిర్వహించలేదని తెలిసింది. దీంతో వారిపై ఏలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేశారు. బాధితుడు రాహుల్ ఈ ఐదుగురిని గుర్తించడంతో వారిపై చర్యలు చేపట్టారు. ఈ అత్యవసర సమావేశంలో డిసిపి బస్వా రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ క ృష? మోహన్, ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్, అడిషనల్ సూపర్డెంట్, వైస్ ప్రిన్సిపల్ నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అందెల

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారు అందెల శ్రీరాముల యాదవ్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు టి యదీష్, ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ నిరసన ర్యాలీని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు ప్రేమ్ రాజ్ యాదవ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి వారు ఎంపీడీవో,ని కలిసి గ్రామాలలో ఆగిపోయిన అభివ ృద్ధి పనులను పూర్తిచేయాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు అయ్యేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందన్నారు. గత పాలకుల మాదిరిగానే ఇప్పటి కాంగ్రెస్ పాలకులు తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాధవాచారి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పొతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, దేశ్యా నాయక్, సందీశ్వర్, మండల బీజేవైఎం మాజీ అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, శ్రీనివాస్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు మోహన్ నాయక్, శంకర్, పరమేష్, శ్రీనివాస్, పంతు నాయక్, క ృషా? నాయక్, హనుమంతు, హరిలాల్, మంత్రి ముత్యం, నాగరాజ్, జంగయ్య వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో దారుణం.అశ్వారావుపేటలో టెన్షన్ వాతావరణం

### భార్యకు తిండి పెట్టకుండా.. విగతజీవిలా మార్చి హతమార్చిన భర్త

**అక్షరవిజేత. అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట మండలంలో.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం విశ్వన్నాథపురం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్న(33) అనే మహిళకు.ఖాన్ఖాన్పేట గ్రామానికి చెందిన పూల నరేష్ బాబుకు 2015లో వివాహం జరగగా.మూడేళ్ల నుండి అశ్వారావుపేటలో నివాసం ఉంటున్న దంపతులు.శనివారం లక్ష్మీప్రసన్న మెట్ల మీద నుండి కిందపడిపోయిందని, ఆసుపత్రికి తీసుకొచ్చామని అత్తమామలకు ఫోన్ చేసి చెప్పిన నరేష్ బాబు.ఆసుపత్రికి వెళ్లి ఎముకలుతేలి దీనస్థితిలో ఉన్న లక్ష్మీప్రసన్న మ ృతదేహాన్ని చూసి షాకైన తల్లిదండ్రులు.శరీరమంతా కొత్త గాయాలు.పాత గాయాల ఆనవాళ్లు చూసి అనుమానస్పద మ ృతిగా పోలీసులకు ఫిర్యాదు చేసిన.లక్ష్మీప్రసన్న తల్లిదండ్రులు.రెండేళ్లుగా తమ కూతురిని గదిలో నిర్బంధించి కనీసం తమను చూడనివ్వలేదని.అదనపు కట్నం కోసమే నరేష్ బాబు కుటుంబం లక్ష్మీప్రసన్నను హతమార్చారని ఆరోపిస్తు.



అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్లో మ ృతదేహంతో ధర్నాకు దిగిన గ్రామస్తులు. పోలీసుల తీరుపై పలు అనుమానాలు పోలీసు వాహనం వేరే వ్యక్తులకు ఎలా ఇస్తారు అంటే ముడుపులు ఏమన్నా అందాయా హతమార్చిన నరేష్ బావకు. పోలీసుల వాహనం ఎలా ఇచ్చారు. అంటూ పోలీసులు డాం డాం అంటూ నినాదాలు చేశారు. మ ృతురాలికి న్యాయం జరిగేదాకా మేము ధర్నా విరమింప చేసేది లేదని.



నడిరోడ్డుపై బేటాయించిన కల్లూరు మండల గ్రామస్తులు. రంగంలోకి దిగిన పోలీసులు ఏమి చేయలేక చేతులు ఎత్తేశారు. కల్లూరు మండలానికి చెందిన మ ృతురాలి తరపు పెద్ద మనుషులు వచ్చి సరిచెప్పి. ధర్నాను విరమింప.చేశారు. వివాహితను హతమార్చిన వాళ్లకు పోలీసు వాహనం ఎలా ఇచ్చారంటూ పలువురు గుసగుసలాడుకుంటున్నారు,

# 8300 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని

## ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు

**అక్షరవిజేత. దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ విడుదల చేయాలని ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల్ల గోపీచంద్ తెలిపారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8,300 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ పథకాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు ఇంటర్మీడియట్,డిగ్రీ, పీజీ , ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థుల ఒత్తిడికి గురి చేస్తున్న యజమాన్యాలపై ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు ఒకవైపు రియంబర్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడవలేని స్థితిలో



ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మోర పెట్టుకుంటున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికేట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయన్నారు ప్రభుత్వం హాస్టల్స్ లో సరైన మౌలిక వసతులు లేక రాష్ట్రంలో పూటకు ఒకచోట ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల జీవితాల పై రాష్ట్ర ప్రభుత్వం చలగాటమాడుతు నిర్లక్ష్యంగా వివరిస్తుంది ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదని, విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదని ఉన్న విద్యాలయాలను విద్యా వ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందే తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వానికి విద్యారంగం



పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్లోనే అవగతం అవగతం అయిందన్నారు. సంవత్సరాల తరబడి అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి.రాష్ట్రంలో జరుగుతున్న అక్రమడ్డి కొటేషన్స్ లబ్బాయి చర్యలు తీసుకోవాలి. ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు విక్రమ్, భూష రాజు ఈశ్వర్, దమ్ముజు అమితేష్, సుశాంత్, చిన్ను, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన “రాజు గారి విందు “ఫ్యామిలీ రెస్టారెంట్









**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** నగరం లోని 39 వ డివిజన్ పరిధిలో గల బోనకల్ క్రాస్ రోడ్ సెంటర్ నందు రాజు గారి విందు ఫ్యామిలీ రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధి గా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమం లో వారితో పాటు విశిష్ట అతిధులు 39 వ డివిజన్ కార్పొరేటర్ మదూరి ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మదూరి సైదారావు , 21 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అశ్రీఫ్ , 39 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమామ్ భాయ్ , జానిమియా , బలుసు నాగేశ్వరరావు , మహిళా నాయకురాలు ఊరుకొండ చంద్రిక , బలుసు లక్ష్మి , 23 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి వి వి ఎల్ నరసింహారావు , తిరుమలశెట్టి జయ ప్రకాష్ , 16 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిశెట్టి రమేష్ , ఆర్కే నాయుడు , హొటల్ నిర్వాహకులు చెన్నంశెట్టి నాగరాజు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు .

# శివ్వంపేట మండలంలోని సమస్యలపై ఉప తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత !

## బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ !!

**అక్షర విజేత ,శివంపేట :** శివ్వంపేట మండలంలోని పలు సమస్యలపై మండల ఉప తహశీల్దార్ గారికి భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూశివ్వంపేట పట్టణంలోని చెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, కొత్తాపేట్ గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బీటీ రోడ్డును వేసి ఆ సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు, మెదక్ జిల్లాలోని ఎక్కడ లేని విధంగా శివ్వంపేట మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడడం వల్ల మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన రహదారులు, ఇళ్ళు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని మరియు ఈ అతి భారీ వర్షాలకు మండలంలోని రైతుల పంటలు మునిగి చాలా నష్టపోవడం జరిగిందని వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే మంజూరు చేయాలని చెప్పారు, రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మండల ఉపతహశీల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ వినతి పత్రాన్ని



అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు , జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోప్యా నాయక్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , సీనియర్ నాయకులు నర్సారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , యువమోర్చా అధ్యక్షులు భాస్కర్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, విఠల్ నాయక్, నర్సింలు, సుధాకర్, షాదుల్ల, మహేష్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి, రాజు, బాల మల్లేష్, సికిందర్, భాస్కర్, రాంసింగ్ నాయక్, భిక్షపతి, రత్నాకర్, శివ శంకర్, అశోక్, రాజు, రవి కళ్యాణ్, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యం అంటే అధికారులకు నిర్లక్ష్యమా



## బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదకరంగా వాటర్ ట్యాంకి

## చిన్నారుల ప్రాణాలతో ఆటలాడుతున్న అధికారులు!”

## చిన్నారుల ప్రాణాలకు ముప్పు అధికారులు ఎందుకు మౌనం?”

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో భారీ నిర్లక్ష్యం బయటపడింది. పాఠశాల అండర్గ్రౌండ్ వాటర్ ట్యాంక్లో పెద్ద రంధ్రం ఉండటమే కాకుండా, అదే ట్యాంక్లో విద్యార్థులు నీళ్లు తాగుతున్నారు, భోజనం చేసిన తర్వాత చేతులు కడుక్కుంటున్నారు, ప్లేట్లు శుభ్రం చేస్తున్నారు.ఇది రోజుల తరబడి జరుగుతూనే ఉండటంతో ఆ నీరు పూర్తిగా కలుషితమైంది. కలుషిత నీటిని వాడటం వల్ల చిన్నారుల ఆరోగ్యం మాత్రమే కాకుండా, చుట్టుపక్కల ప్రజల ఆరోగ్యానికీ ప్రమాదం పొంచి ఉంది. పాఠశాల ఉపాధ్యాయులు ఈ దయనీయ పరిస్థితిని చూసి కూడా చర్యలు తీసుకోకపోవడం అత్యంత నిర్లక్ష్యం.ప్రశ్నలు తలెత్తుతున్నాయి:ఈ సమస్యను అధికారులు గమనించలేదా? ఉపాధ్యాయులు సమాచారం అందించలేదా?చిన్నారుల ఆరోగ్యం కంటే నిర్లక్ష్యం పెద్దదా?ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్,కి తెలియజేయగా, “ఇప్పటి వరకు ఎటువంటి ఫిర్యాదు రాలేదు. మేము వెంటనే ఎంబడే సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. ఇది చిన్నపిల్లల ప్రాణాలతో ఆటలాడోదు . వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి,

# ఏకో టూరిజం ప్రాంతంగా వైజాగ్ కాలనీ

## హర్షం వ్యక్తం చేసిన వైజాగ్ కాలనీవాసులు



**అక్షరవిజేత. దేవరకొండ :** నేరేడుగొమ్ము మండలంలోని వైజాగ్ కాలని వాసుల సమస్యల పరిష్కారం కొరకై దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తన నివాసం వద్ద పోలీస్ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వైజాగ్ కాలనిని రాష్ట్రంలోనే మొదటి ఎకో టూరిజం ప్రాంతంగా మార్చే కార్యక్రమం చేబడుతున్నాం వైజాక్ కాలానికి త్వరలో ఎకో టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసి కాలని వాసులకు జీవన ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేబట్టబోతున్నాం వైజాగ్ కాలనికి వచ్చే పర్యాటకులకు తగిన రక్షణ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,సర్వయ్య యాదవ్ ,మాజీ వైస్ ఎంపీపీ పాప నాయక్, సిఐ బీసన్న, ఎస్సై, యువ నాయకులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతున్న అంగన్వాడి విద్యార్థులను పరామర్శించిన బీజేపీ నాయకులు!!





**అక్షర విజేత ,శివంపేట :** శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బిందెలో చనిపోయిన ఎలుక ఉన్న నీళ్లు తాగడంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులు చికిత్స పొందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల తో కలిసి దవాఖానను సందర్శించి విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో, హాస్పటల్ సూపరిండెంట్ తో మరియు డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం హాస్పటల్లో ఉన్నటువంటి సమస్యలను కూడా సూపరిండెంట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, బాలరాజ్, బీజేపీ నాయకులు నర్సారెడ్డి, సుధాకర్, విట్టల్ నాయక్, రాంసింగ్ నాయక్, రత్నాకర్, నర్సాపూర్ నాయకులు చంద్రయ్య, రామ్ రెడ్డి, రాజు, భిక్షపతి, కృష?, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ ఎన్ రారండోయ్ వేడుక చూద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు.!

## ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై,!

## ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్.!





**అక్షర విజేత, శివంపేట :** ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఆరోవ వార్షికోత్సవ వేడుకను ఘనంగా విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మరియు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదం చెప్పిన మోటివేషన్ అందరు పాటించాలని, పాటించడం ద్వారా ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫోక్ సింగర్ మంగ్లీ పాటలతో ప్రతి ఒక్కరు సంతోషంతో డ్యాన్స్ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ కుటుంబ సభ్యులు మరియు వారి బంధుమిత్రులు తదితరులు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఆరోవవార్షికోత్సవ వేడుకలో

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన నలుగురికి జైలు శిక్ష, 35 మందికి జరిమానా

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 39 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాలతో సీఐ పి.ప్రసాద్ సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందర హాజరుపరచగా 35 మందికి 54500 రూపాయల జరిమానా విధించి,ఈర్లపల్లి గణేష్, రాహుల్, దేవల శ్రీధర్ అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష,బోర్లి సురేష్ అనే వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు.



# సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత, గణపురం:** గణపురం నూతన సర్కిల్ ఏర్పడి మెదటి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నసిఐ సిహెచ్ కరా?కర్ రావు ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరా?కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతె కరా?కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, నాయకులు గంజి జన్నయ్య, బైరగాని కుమారస్వామి, ఆరే సాంబరెడ్డి, రాందాస్ రాజు, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉడుత సాంబయ్య, పిరాల దేవేందర్ రావు, పిన్నింటి శ్రీనివాసరావు, మామిండ్ల సాంబయ్య, చీటీ శంకర్ .అంజద్, గాజర్ల చింటూ తదితరులు ఉన్నారు.

# చిరు ఉద్యోగులకు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి భరోసా

## కేఎల్ఆర్ ను కలిసిన మీర్పేట్ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు





**అక్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్దతిలో పని చేసే ఏ చిరు ఉద్యోగిని తొలగించవద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కోరారు. మీర్ పేట కార్పొరేషన్ లో పని చేస్తున్న పలువురు ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు కేఎల్ఆర్ ను కలిశారు.గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా... ఉద్యోగాల నుంచి తీసివేస్తామని అధికారులు చెబుతున్నారని మహిళ వర్కర్లు గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే స్పందించిన కిచ్చెన్న... మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ నాగమణితో ఫోన్ లో మాట్లాడారు. వారికి జీతాలు ఇవ్వటంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. గత కొన్నేళ్లుగా మున్సిపాలిటీల్లో శానిటేషన్ సహా ఇతర విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తీసివేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని లక్ష్మారెడ్డి చెప్పారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి సుధీర్ బాబు ఐపిఎస్





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల పోలీసు స్టేషన్ ను రాచకొండ కమీషనర్ ఆఫ్ పోలీసు జి.సుధీర్ బాబు ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ వర్టికల్ ఫంక్షనింగ్, ఫిర్యాదు దారుల పట్ల గౌరవ మర్యాదలతో మెధులు కోవాలని, వారి ఫిర్యాదులకు తక్షణ న్యాయం చేయాలని, పోలీసు స్టాఫ్ విధుల పట్ల నిర్లక్షం చేయరాదు. పోలీసు ప్రతిష్టని సమాజంలో పెంచే విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి అని, రాబోవు గణేశ్ నవరాత్రుల సంధరరేగా పటిష్ట మైన బందో బస్త్ ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విధులు నిర్వర్తించి నిమజ్జన%శీ% ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్నీ చర్యలు తీసుకోవాలి అని సూచించారు. పోలీసు స్టేషన్ లో నమోదు అయిన కేసుల పురోగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం డి.సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు పాల్గొన్నారు.

# సీనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ తోట శ్రీహర్ష ఎన్నిక



**అక్షర విజేత గజ్వేల్ :** జవహర్ లాల్ నెహ్రు ఇండోర్ స్టేడియం, కటక్ ఒడిశాలో 28 ఆగష్టు నుండి 2 సెప్టెంబర్ 2025 వరకు జరిగే థైక్వాండో 4వ సబ్ జూనియర్ మరియు సీనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలకు థైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట జిల్లా నుండి గజ్వేల్ మండలం దాతరపల్లి గ్రామనికి చెందిన తోట శ్రీహర్ష ఎన్నికవటం జరిగింది.అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కోచ్ చింతకాయల స్వామి మాట్లాడుతూ థైక్వాండో 4వ సబ్ జూనియర్ మరియు సీనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎన్నికవటం సంతోషంగా ఉందిఅని అన్నారు.

# పాములపర్తి గ్రామంలో ఫీవర్ సర్వే

సిహెచ్ఓ సుధాకర్



**అక్షర విజేత గజ్వేల్ :** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర? ఆరోగ్యం అని సిహెచ్ఓ సుధాకర్ అన్నారు.మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం రోజు ఏఎన్ఎం సుగుణ,అంగన్వాడి టీచర్ సుజాతతో కలిసి ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు.మలేరియా,డెంగ్యూ జ్వరాలు,వైరల్ ఇతర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలిచిపోయే ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,ఎక్కడపడితే అక్కడ చెత్త నిల్వ ఉంచకూడదని సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు.

# రేషన్ డీలర్ల సమస్యలు తీర్చాలని తాహసిల్దార్ కు వినతి పత్రం



**అక్షర విజేత బిచ్కుంద :** రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం పిలుపుమేరకు బిచ్కుంద మండల రేషన్ షాప్ డీలర్లు తన న్యాయమైన డిమాండ్ల కోసం బిచ్కుంద తాహసిల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత ఐదు నెలల నుండి ఏప్రిల్ మే జూన్ జూలై ఆగస్ట్ నెలలకు సంబంధించిన కమిషన్ విడుదల కాకపోవడం వల్ల రేషన్ డీలర్లు అప్పుల తున్నామని, ఎంతో ఆవేదనకు గురవుతున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దీనిపై చొరవ తీసుకొని రేషన్ డీలర్లకు వెంటనే కమిషన్ విడుదల చేయాలని తాహసిల్దార్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. స్టేట్ కమిషన్ రాష్ట్ర కమిషను అని విడివిడిగా కాకుండా రెండు కలిపి ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అలాగే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ డీలర్లకు 5000 గౌరవ వేతనం, 300 కమిషన్ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చింది ఈ హామీని కూడా నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసి కళాశాలను పలువురు ఉన్నత విద్యాధికారులు సందర్శన

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం



**అక్షర విజేత, తాండూరు :** తాండూరులో నూతనంగా నిర్మించిన (ఏటీసీ)సెంటర్ ను సందర్శించిన తాండూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల ఉన్నత విద్యాధికారులు తాండూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ మల్లీనాథప్ప, బషీరాబాద్ ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి, పెద్దేముల్ ప్రిన్సిపల్ నర్సింలు, మండల విద్యాధికారులు వెంకటయ్య గౌడ్, నర్సింగ్ రావు, రమేష్, రాములు, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రతిధులు ఏటీసీ కాలేజీని ప్రిన్సిపల్ సాయిబన్నతో కలిసి సందర్శించారు.అంతకు ముందు పలువురు ఉన్నత విద్యాధికారులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మంగా ఐటీఐలను ఏటీసీలుగా మార్చి ప్రస్తుతం ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ఉపమెగపడే విధంగా నూతన కోర్సులను రూపొందించడం సంతోషకరమైన విషయామని,దానికి అనుగుణంగా మన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషితో తాండూర్ ఏటీసి సెంటర్ లో కూడ ఆరు కోర్సులో 172సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ నెల 28 వరకు విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని విద్యార్థులు ఈ సువర? అవకాశన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు.

# రేషన్ డీలర్ల కమిషన్ సత్వరమే విడుదల చేయాలని పిఎస్ఓ కి వినతి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ 5 నెలల కమీషన్ ను సత్వరమే విడుదల చేయాలని కోరుతూ రాష్ట వ్యాప్త రేషన్ డీలర్ లు ప్రాంతాల వారీగా స్థానిక ఉన్నత అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా డిసిఎస్ఓ ను కలసి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొక్కొండ వైకుంఠం, ప్రకాశ్ తదితరులు వినతి పత్రం అందజేశారు.

# సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐటియు నాయకులు



**అక్షర విజేత, చేవెళ్ల :** ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు నాయకులు సిఐ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ చేవెళ్ల ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సీఐ భూపాల్ శ్రీధర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అందరూ మద్యం సేవించకుండా, ఆటో నడిపి ప్రజలను వారి గమ్య స్థలాలకు క్షేమంగా తీసుకెళ్లాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులతో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు అదేవిధంగా మీ ఆటోలలో గుర్తుతెలియని వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఎక్కిన పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆటో కార్మికులను కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, చేవెళ్ల ఆటో యూనియన్ సిఐటియు చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్,నవాజ్ కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షులు మహేందర్ వెంకట్ రాములు ఆసిఫ్ హుస్సేన్ రాములు వెంకటేష్ అంజయ్య రత్నయ్య కిష్టయ్య మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

పులుమద్ది గ్రామంలో 32 ఇండ్ల మంజూరు,11 ఇండ్ల ప్రోసిడింగ్స్ అందజేత

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివయ్య ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి దోనూరు శిల్ప

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు వస్తుందని పులుమద్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం పులుమద్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పుల్ మద్ది గ్రామ పంచాయతీ కార్యదర్శి దోనూరు శిల్ప మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పులుమద్ది గ్రామానికి 33 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 11 మందికి ప్రోసిడింగ్స్ అందజేశామని అన్నారు. పుల్ మద్ది గ్రామంలో 8 ఇండ్లకు బేస్మెంట్ లెవెల్ వచ్చాయని, 1 ఇల్లుకు లెంటల్ లెవెల్ వచ్చిందని వారికి బేస్పేట్ లెవెల్, బిల్లు లక్ష రూపాయలు వారి అకౌంట్ లో జమ అయ్యాయని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంపల్లి నీలమ్మ, బేకరీ సంధ్యారాణి, పోచయ్య, ఎండి నసిరోద్దీన్ ల సహకారంతో పులిమద్ది గ్రామంలో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి దోనూరు శిల్ప మాట్లాడుతూ, నిధుల లేమితో గ్రామంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామంలో మొత్తం 240 స్తంభాలకు విద్యుత్ దీపాలను వెలిగించాలని, అందులో ప్రస్తుతం 80 విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలను నిధుల లేమితో ఏర్పాటు చేయలేకపోతున్నామని అన్నారు.

# ఘనంగా మండల ప్రాథమిక స్థాయి టిఎల్ఎం మేళ



మర్కూక్ మండల విద్యాధికారి వెంకటరాములు



**అక్షర విజేత గజ్వేల్:** మర్కూక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆదేశానుసారం మర్కూక్ మండల ఎఫ్ ఎల్ ఎన్ ప్రాథమిక స్థాయి టిఎల్ఎం మేళాను సోమవారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.మండలంలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యార్థులకు బోధన అభ్యసన ప్రక్రియలో ఉపయోగించే ఉపకరణాలను మేళాలో ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మర్కూక్ మండల విద్యాధికారి వెంకటరాములు,సెక్టోరియల్ అధికారి రమేష్ మరియు స్థానిక పోలీస్ సబ్ ఇనస్పెక్టర్ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి బోధనాభ్యసన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని,వాటిని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమర్థవంతంగా ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా విరివిగా ఉపయోగిస్తూ విద్యార్థుల ప్రగతి పెంపొందించడానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.మండల స్థాయిలో ప్రదర్శించిన టి.ఎల్.ఎమ్ ల నుండి పది ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం,శంకర్ రెడ్డి రిసోర్స్ పర్సన్లు,ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ మేళాలో గెలుపొందిన వారు తెలుగులో ప్రథమ బహుమతి కె.సంతోషిమాతా అంగడి కిస్టాపూర్,ద్వితీయ బహుమతి వి.సంతోషి కుమారి వరదరాపూర్,ఆంగ్లములో ప్రథమ బహుమతి ఉమారాణి చేబర్తి,ద్వితీయ బహుమతి జె.శ్రీకాంత్ పాతూర్,గణితంలో ప్రథమ బహుమతి బి.కవిత వరదరాజపూర్,ద్వితీయ బహుమతి సీహెచ్.సుచిత పాములపర్తి,పరిసరాల విజ్ఞానంలో ప్రథమ బహుమతి వి.హారిక అంగడికిస్టపూర్ మరియు జె.శ్రీకాంత్ పాతూర్ గెలుపొందారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సాంస్కృతికంగా పాల్గొన్న విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం నగదు బహుమతి అందజేశారు.

# శెట్లూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్



విద్యార్థుల అస్వస్థత.... ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు...

విద్యార్థులను పరామర్శించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని శెట్లూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురైనారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత విద్యార్థులకు వాంతులు కావడంతో హుటాహుటిన అంబులెన్స్ లో బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్నం వండిన కిచిడిలో మిల్ మేకర్ సరిగ్గా ఉడకలేదని, చారులో ఉప్పు ఎక్కువ వేశారని, అన్నంలో పురుగులు కూడా వచ్చాయని విద్యార్థులు తెలిపారు. మధ్యాహ్నం భోజనం అయిన తర్వాత వాంతులు చేసుకున్నామని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొనిన విద్యార్థుల ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో నీటిని వేడి చేసి చల్లార్చి తాగించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండేవారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వండే సరుకులు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, బియ్యాన్ని శుభ్రపరిచి వాడాలన్నారు. విద్యార్థులు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. ఎలాంటి కంగారు పడాల్సిన అవసరం లేదని విద్యార్థులు ప్రమాదం నుండి బయటపడ్డారని పేర్కొన్నారు. ఇకపైనుండి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వండేవారు తగు జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు.

# మ్యాక్స్ వెల్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి








**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో భారత్ పెట్రోల్ పంప్ పక్కన మ్యాక్స్ వెల్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ " ను ప్రారంభించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,అమ్మ వైద్యులతో మాట్లాడుతూ ప్రేమతో నాణ్యమైన వైద్యం అందించాలని చెప్పు.హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మీదింటి ప్రభాకర్, డాక్టర్ నిరంజన్, దర్శన్, రవి, లింగం,కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రెల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, పోతర్ల అంబయ్య యాదవ్, మచ్చే పాండు యాదవ్, దుడ్డు కృష? యాదవ్, కడమన్ ప్రభాకర్, పోల్కం బాలయ్య, ఆది అలీ, తదితరులు పాల్గొన్నారు.

# చీవేంల గురుకుల పాఠశాలకు 276 డ్యూయల్ డేస్క్ బెంచీలు బహుకరణ






కోహెన్స్ సంస్థ మరియు స్ప్రెడ్ ఇండియా సంయుక్తంగా బహుకరణ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు సహకరించి వారి దాతృత్వాన్ని చాటుకోవాలి



తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని గురుకుల (బి)చివ్వెంల పాఠశాలలో కోహెన్స్ సంస్థ (సువెన్) ఆధ్వర్యంలో సుమారు 12 లక్షల వ్యయంతో 276 డ్యూయల్ డెస్క్ బెంచీలు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, పాల్గొన్నారు ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చీవేంల బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రస్తావించగా వాటి పరిష్కారానికి ఒకదాని తరువాత ఒకటి చర్యలు తీసుకుంటున్నాం. ఇక్కడ టాయిలెట్ల అవసరం ఉందని చెప్పగానే జిల్లా కలెక్టర్ తేజాసునందులాల్ పవర్ వెంటనే స్పందించి 10 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయం. అలాగే డ్యూయల్ డెస్క్ బెంచీల కోసం నేను కాహన్స్ సంస్థ వారిని కలిసినప్పుడు వారు వెంటనే సహకరించారు. వారి సహకారంతో 276 బెంచీలు ఏర్పాటు చేయడం సంతోషకరం. అదే విధంగా టాయిలెట్ అవుట్‌లెట్ పైపులైన్ల కోసం నేను అడగగానే సుధాకర్ పీవీసీ వారు ?2 లక్షల విలువైన పైపులను ఉచితంగా అందించడం విశేషం. త్వరలోనే కోహెన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ కూడా ఏర్పాటు కానుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ?1 కోటి నిధులతో ఓవర్హెడ్ ట్యాంక్, గార్డెన్, గ్రీన్ క్యాంపస్, క్లాస్‌రూమ్‌లు వంటి సౌకర్యాలను కల్పించడానికి చర్యలు ప్రారంభమవుతున్నాయి. అదేవిధంగా స్ప్రెడ్ ఇండియా సంస్థ మరియు శ్రీధర్ రెడ్డి సహకారంతో విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు కూడా త్వరలో ప్రారంభించబోతున్నాం. ఈ పాఠశాలను ఒక మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి, ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి సూర్యాపేట జిల్లా గర్వించేటట్లు చేయడం మా లక్ష్యం పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు మెరుగుదలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి, కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ (సువెన్) ప్రతినిధులు మూర్తి, గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ విద్యా రాణి, ప్రజా ప్రతినిధులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, ఎడ్ల గంగాభవాని, పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14 17 క్రీడలు సెలక్షన్లో భాగంగా స్థానిక శాస్త్ర స్కూల్ విద్యార్థులు అండర్ 14 17 కబడ్డీ ,వాలీబాల్ ,కోకో క్రీడల్లో సెలెక్ట్ కావడం జరిగింది. శాస్త్ర స్కూల్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల యజమాన్యం చైర్మన్ మైనం చంద్రశేఖర్ ,ప్రిన్సిపల్ తోగరు నాగరాజు వారిని అభినందించా

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు.... అభివృద్ధిలో ఏలాంటి రాజీలేదు....

# అర్హత కలిగిన వారందరికీ దశల్వారీగా ఇందిరమ్మ ఇల్లు...







## రఘునాథపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక... మాజీ డిప్యూటీ సీఎం.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి...

**అక్షర విజేత:రఘునాథపల్లి:** అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల అభివృద్ధిలో ఏలాంటి రాజీలేదని అర్హత కలిగిన వారందరికీ రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంతో పాటు గబ్బెట, కంచనపల్లి, ఎల్లారెడ్డిగూడెం, కుర్చపెల్లి గ్రామాల్లో నాలుకోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో జరిగిన సభకు మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... అభివృద్ధిలో ఎలాంటి రాజీ పడవమన్నారు. అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కల్పించామని నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇవ్వడం జరిగిందని త్వరలో మరిన్ని ఇవ్వన్నట్లు ఆయన వివరించారు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో రఘునాథపల్లి మండలం పెద్దది కావడంతో ఈ మండల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నానని త్వరలో రఘునాథపల్లి గ్రామానికి కోటి రూపాయలు అభివృద్ధికి మంజూరు చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో 4 మహిళా భవనాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం 900 కోట్ల రూపాయలు తేవడం జరిగిందని రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని అభివృద్ధి కార్యక్రమాలు మన నియోజకవర్గంలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రిజర్వాయర్ కోసం 150 కోట్లతో పనులు జరుగుతున్నాయని వివరించారు. అన్ని గ్రామాల్లో చెరువులని నింపి రైతులకు రెండవ పంటకు నీళ్లు అందించే బాధ్యత నాదేనని అన్నారు . పార్లమెంట్ ఎన్నిక రఘునాథ్ పల్లి మండల ఓట్లు అధికంగా రావడం జరిగిందని అది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సాధ్యమైందని ఆయన అన్నారు. దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు, కాంగ్రెస్



పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదే మహేందర్ రెడ్డి,మేకల నరేందర్, మాజీ సర్పంచులు పోకల శివకుమార్ గుప్తా, మహమ్మద్ భాష్మియా, గట్టయ్య,మాజీ ఎంపిటిసిలు అల్లిబెల్లి కృష?, గొరిగె రవి, తోటకూరి రమేష్, బోనాసి క్రాంతి, నీలం యువరాజ్,పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థ ను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**అక్షర విజేత,చేవెళ్ల :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర కార్యదర్శి హారిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల



కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు మరియు హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడదామని తెలిపి స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ మీ రాజకీయ నాయకులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద , హారిక ృష?,మణిదీప్ , ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్లు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని బాధితుల వినతి



**అక్షర విజేత, చేవెళ్ల :** బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలంటూ బాధితులు సోమవారం చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. సర్వేనెంబర్ 89,90లలో 2016లో లక్ష్మీ నగర్ పేరిట వెంచర్ చేయగా తాము ప్లాట్లు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 2018లో బీజాపూర్ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లు బైపాస్ రహదారి కోసం సేకరిస్తున్నప్పటికి పరిహారం మాత్రం అందలేదన్నారు. ఎనిమిదెళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని బాధితులు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు భూపాల్ రెడ్డి, బస్వరాజ్, సందీప్ కుమార్, వేణు, సుదర్శన్ రెడ్డి, శివకుమార్, రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మణ్, ఫర్హాన్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చెయ్యాలి

## కొద్ది మందికి ఇస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం కరెక్ట్ కాదు

## సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని, కొద్ది మందికి మాత్రమే ఇస్తామని కాంగ్రెస్ నాయకులు మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి చెప్పడం కరెక్ట్ కాదని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ అన్నారు. సోమవారం 25వ వార్డులో జరిగిన సిపిఎం శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంపించేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థలోకి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, ఒట్టే ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్పి కృష? కిషోర్



**అక్షర విజేత మరిపెడ: -** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మరిపెడ మండలంలో శాంతియుత వాతావరణం నడుమ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని డీఎస్పీ కృష? కిషోర్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని, ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదన్నారు.గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలన్నారు. మండప నిర్వాహకులు ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డుకు ఇరుపక్కల ప్రతిష‘ంచుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని, సోషల్ మీడియాపై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండప నిర్వహుకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు పోలీస్ స్టేషన్ నుంచి పర్మిషన్ తీసుకొని, అప్లికేషన్ను సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ గౌడ్ ,కోటేశ్వరరావు, మరిపెడ తహసిల్దార్ కృష?వేణి, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ నంద్ , మరియు మరిపెడ మైనార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాగులను అసలు రోజుకు ఎంత మోతాదులో తినాలి..? వీటితో కలిగే లాభాలు ఏమిటి..?



ప్రస్తుత చిరుధాన్యాల వాడకం పెరిగింది. చాలా మంది వీటిని తినేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు. చిరు ధాన్యాల విషయానికి వస్తే వాటిల్లో రాగులు కూడా ఒకటి. రాగులతో రాగి ముద్ద, రాగి జావ, రొట్టె వంటివి చేసుకుని తింటుంటారు. రాగులను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్యంలో ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. చిన్నారులు, వృద్ధులు రాగులను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. పాలిచ్చే తల్లులు కూడా రాగును తింటే శిశువుకు ఎంతో మేలు జరుగుతుంది. శిశువు ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఎముకలు బలంగా మారుతాయి. చక్కగా ఎదుగుతారు.

# నూతన బస్ సర్వీసును ప్రారంభించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి




**అక్షర విజేత పరకాల ప్రతినిధి:** సోమవారం రోజున కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ మరియు వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయా ఊకల్ హవేలీ, కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు.టెక్స్టైల్ పార్క్లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది" అన్నారు. ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కొత్త ఆర్టీసీ బస్సు సేవలు రోజు ఉదయం, సాయంత్రం ప్రబాణాలో ఉంటాయని తెలియజేశారు తద్వారా అనేకమంది కార్మికులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి నాయక్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, యంగ్ వన్, గణేశా మేనేజర్ లు కృష?మూర్తి, ఎంవి రెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ ట్యాంకర్ ఢీకొని తండ్రి కూతురు మృతి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణకేంద్రంలోని బీజాపూర్ జాతీయ రహదారిపై చేవెళ్ల నుండి వికారాబాద్ వెళ్తున్న మోటర్ బైక్ ని వెనక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న తండ్రి కూతురు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా, కోటిపల్లి మండలం, బీరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్ తండ్రి అంతయ్య వయస్సు 32 అను వ్యక్తి సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని తెలంగాణ సోషల్ వెలేర్ హాస్టల్లో 7వ తరగతి చదువుతున్న తన కూతురు తాండ్ర కృప 13 ను ఇంటికి తీసుకురావడానికి వెళ్లి తిరిగి వస్తుండగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో హైదరాబాద్ నుండి వికారాబాద్ వైపు వెనుక నుంచి వస్తున్న సిమెంట్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో రవీందర్ తన కూతురు కృప తీవ్ర గాయాలపాలవటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట పొలాలను రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సొసైటీలకు వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు స్వాధీనంచేసుకుంటున్నారని,మార్కెట్లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందనిఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం పోరాడాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని అధికారులు చెప్పినా, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అక్రమ నిల్వలు చేస్తున్న దళారులు, వ్యాపారస్తులపై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సమస్యల వలయంలో చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహం

## విద్యార్థులకు పెరిగిన బస్ పాస్ చార్జీలు తగ్గించాలి

## చేవెళ్ల మండల్ వ్యాప్తంగా విద్యార్థులకు ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలి.

## ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహం భవనం శిథిలావస్థకు చేరి స్లాబ్ పెక్కులు ఊడి కింద పడుతున్నాయని దానికి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థుల సమస్యలపై సర్వే నిర్వహించి , సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. అక్కడున్నటువంటి భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, డివిజన్ నాయకులు మాల చందు, ఇరాన్ విషు?, గంగాధర్, రిషికిరణ్, శివ,తదితరు పాల్గొన్నారు.

# రమాయణం %-% కోతి మూక



మా బడిలో ఓ కోతి మూక ఉండేది. టీచర్లంటే భయం ఉన్నా.. వాళ్లనుకూడా అప్పుడప్పుడూ ఆట పట్టించేది. అలా.. మా లడ్డు సారును కుర్చీలో ఇరుక్కునేలా చేశారు. దూర్వాసుడనే పేరున్న సింహాచారి సారును కూడా ఇలాగే ఇబ్బంది పెట్టారు. సింహాచారి సారు ధోతి కట్టుకునేవాడు. సన్నగా, పొడుగ్గా పొగచూరిన కర్రకు బట్టలు తొడిగినట్టు ఉండేవాడు. మా ఎనిమిదో తరగతి గది ఓ పెద్ద పొడవాటి గుడిసె. దాంట్లో ఒకపక్క ఎయిత్ ఏ, మరోపక్కన ఎయిత్ బీ క్లాసులు ఉండేవి. మధ్యలో అబ్బాయిలు సైకిల్స్ పెట్టేవాళ్లు. సింహాచారి సారు పాఠం చదువుతూ పోయేవాడు తప్ప అర్థమయ్యేలా, సొగసుగా తెలుగు పాఠం చెప్పడం ఆయనకు వచ్చేది కాదు. ముఖ్యంగా పద్యభాగం బోధించేటప్పుడు పద్యం రాగయుక్తంగా కాకుండా గడగడా చదివి ప్రతిపదార్థం చెప్పి.. "ఆఁ.. ఇగ చదువుకోండి" అనేవాడు. తొమ్మిది, పదో తరగతుల వారికి నరసింహమూర్తి సారు రసరమ్యంగా పద్యాలు పాడుతూ, కథలు చెబుతూ ఎంతో ఆసక్తిగా పాఠం చెబితే.. ఈయనేమో తెలుగు భాషంటేనే ఉత్సాహం పోయేలా చెప్పేవాడు. ఓరోజు సింహాచారి సారు మా క్లాసుకు వచ్చాడు. "ఆఁ.. పుస్తకాలు తియ్యండి" అంటూనే కుర్చీలో కూర్చున్నాడు. అంతే.. దభాల్న వెనక్కు పడిపోయాడు. "అయ్యో.. సారు పడ్డడు" అంటూ ఒకల్లిద్దరు మగపిల్లలు పరిగెత్తి లేవదీశారు. ఆయన దిగ్భ్రాంతి నుండి తేరుకుని విపరీతమైన కోపంతో ఊగిపోయాడు. ముక్కుపుటాలు అదురుతున్నాయి. "ఎవడ్ర వాడు?! తన్నేను గాడిదను! బయిటికి రా!" అని అరిచాడు.. బుస్సుబుస్సుమని గాలి వదులుతూ. అంతా నిశ్శబ్దం.. ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. కుర్చీకి మూడే కాళ్లున్నాయి. నాలుగో కాలుండే చోట పైకి తెలియకుండా ఉండేలా టెంపరరీగా ఓ వెదురు కర్ర ఆనించినట్టు ఉన్నారు. ఆయన కూచోగానే కుర్చీ బ్యాలెన్స్ లేక పడిపోయింది. "సరే! మీకందరికీ తెలుసు గానీ చెప్పరు గద! మంచిది.. నేనే తెలుసుకుంట! ఎవ్వరు జేసిన్రో తెలుసుకొని, వాణ్ని ప్రేయర్ల అందరు జూడంగ తన్నియ్యకుంటే జూడండి! నేను మాటంటె మాటే!" అన్నాడు. అయినా.. ఒక్కలు కూడా లేచి నిలబడలేదు. ! ఎవ్వడో తెలిసి వాణికి శిక్ష పడేదాకా నేను మీ క్లాసుకు రాను. మీకు పాఠం చెప్పను" అని పంచభూతాల సాక్షిగా భీషణ ప్రతిజ్ఞ చేశాడు. ఆ తరువాత విసవిసా నడుచుకుంటూ వెళ్లిపోయాడు. సరాసరి హెడ్‌మాస్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఆయన మాటలు మాకేమీ షాక్ కలిగించలేదు. మామూలుగానే విన్నాం. 'ఇస్కా అంజామ్ దేఖ్‌తే రహెూ' అన్నా కూడా.. మాకు భయం కలుగలేదు. వెనుకనుంచి ఓ అబ్బాయి మాత్రం.. "ఆఁ.. మంచిగయింది. ఇగ ఈయినె మన క్లాసుకు రాకుంటె మనకే మంచిది" అన్నాడు గట్టిగా. అందరం నవ్వాం. కానీ, ఐదు నిమిషాల్లో నాకు హెడ్‌మాస్టర్ నుండి పిలుపు వచ్చింది. వెళ్లాను. హెచ్‌ఎం సార్, వరదా రెడ్డి సారు, ఇంకా బుసలు కొడుతూనే సింహాచారి సారూ ఉన్నారు. "రమా! నువ్వు నిజం చెప్తవ్! నీకు అబద్ధమాడుడు రాదు. కుర్చీ కర్ర ఇరగ్గొట్టి ఎదటి పుల్ల ఆనిచ్చి పెట్టింది ఎవరమ్మా?!" అని నిజనిర్ధారణ కమిటీ తరఫున వరదారెడ్డి సారు అడిగాడు. నేను సత్య హరిశ్చంద్రుడి చెల్లెల్ని మరి! "నాకు తెల్వదు సార్! కుర్చీ అట్లనే ఉన్నదనుకున్న! అసల్కు ఎవరైనా కుర్చీ కాలెట్ల తీస్తరు సార్?!" అని అడిగాను. సింహాచారి సారు మరొక్కసారి బుస్సుమన్నాడు. నన్ను రెండుమూడు సార్లు అడిగి.. నాకు తెలియదన్నాక.. "ఈ అమ్మాయికి తెల్వదు సార్! తను చూస్తె చెప్పేదే! అయినా ఏదో కోతి పోరగాళ్లు! ఒదిలి పెట్టండి సార్! నేను ఆ క్లాసుకు పొయ్యి మగ పోరగాండ్లనందర్ని ఇయ్యర మయ్యర జోపుత.. సరేనా! ఇగ నువ్వు పోమ్మా!" అన్నాడు వరదారెడ్డి సారు. "నేను ఒదుల సార్! వాడెవ్వడో తెలువాలె! అంతదనుక నేను వాండ్ల క్లాసుకు పోను" అన్నాడు భీష్మప్రతిజ్ఞ చేసినాయన. "రమా! నువ్వు నిజం చెప్తవ్! నీకు అబద్ధమాడుడు రాదు. కుర్చీ కర్ర ఇరగ్గొట్టి ఎదటి పుల్ల ఆనిచ్చి పెట్టింది ఎవరమ్మా?!" "ఈ అమ్మాయికి తెల్వదు సార్! తను చూస్తె చెప్పేదే! అయినా ఏదో కోతి పోరగాళ్లు! ఒదిలి పెట్టండి సార్! నేను ఆ క్లాసుకు పొయ్యి మగ పోరగాండ్లనందర్ని ఇయ్యర మయ్యర జోపుత.. సరేనా! ఇగ నువ్వు పోమ్మా!" మొత్తానికి నెల రోజులపాటు మాకు నరసింహమూర్తి సారు వచ్చి వినసొంపుగా పాఠాలు చెప్పాడు. ఇక సింహాచారి సారు రాడని నిర్ధారించుకున్నాక మా ఆనందం ఎక్కువకాలం ఉంచకుండా.. ఏం నచ్చచెప్పారో ఏమో, మళ్లీ మా క్లాసుకు వచ్చాడు. పిల్లలందరూ ఉసూరుమన్నారు. అయితే.. అప్పటికీ, ఇప్పటికీ ఆ కుర్చీ కాలు విరగ్గొట్టిన శూరుడెవరో ఎవరికీ తెలియలేదు.

# రోజుకు గుప్పెడు కాలిఫోర్నియా బాదం పప్పులు.. మెరుగైన ఆరోగ్యం కోసం సహజమైన విధానం



కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డు నేడు వివాంటా హొటల్లో 'రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు: నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం' అనే శీర్షికతో విశిష్ట పరిజ్ఞానంతో కూడిన సెషన్‌ను నిర్వహించింది. ఈ సెషన్‌లో న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట, షీలా కృష్ణ స్వామి, ప్రముఖ భారతీయ మోడల్, అందాల పోటీ టైటిల్ విజేత, వ్యవస్థాపకురాలు ప్రజ్ఞా అయ్యగారి సహా ప్యానెలిస్టులు పాల్గొన్నారు. వారు ఆహార సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కాలిఫోర్నియా బాదం పప్పులను రోజువారీ ఆహారంలో చేర్చడం, నేటి వేగవంతమైన జీవితంలో మొత్తం ఆరోగ్యానికి ఎలా తోడ్పడుతుందో ప్యానెలిస్టులు వెల్లడించారు. ఈ సెషన్‌కు ఆర్ జె సౌజన్య సంధానకర్త గా వ్యవహరించారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో సమతుల్య, ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించడం చాలా కష్టంగా మారింది. దీనివల్ల మధుమేహం, గుండె జబ్బులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔఎూ%) అంచనా ప్రకారం ఈ జీవనశైలి వ్యాధులు భారతదేశంలో ఏటా ఆరు మిలియన్ల మంది ప్రాణాలను బలిగొంటున్నాయి. దీర్ఘకాలిక అనారోగ్యాలు 2030 నాటికి దేశానికి %వి%6 ట్రిలియన్ల నష్టం కలిగిస్తాయని అంచనా వేశారు. ఈ ఆరోగ్య సంక్షోభానికి పౌష్టికాహారం తీసుకోవడమేనని ప్రధాన కారణమని తెలిపారు. డ్రై ఫ్రూట్స్‌లో రారాజు అయిన కాలిఫోర్నియా బాదంలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, కాల్షియం, డైటరీ ఫైబర్, జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్నాయని, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు నిర్వహణ, రోగనిరోధక శక్తిని పెంచడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని వెల్లడించారు. అదనంగా అత్యంత కష్టతరమైన తన షెడ్యూల్‌ను నిర్వహించడానికి ప్రజ్ఞా తాను అనుసరించే విధానాన్ని పంచుకున్నారు. పోషకాలు అధికంగా ఉండే బాదం వంటి ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వడం, భోజన ప్రణాళిక, క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం, ధ్యానం వంటివి చేస్తానని వెల్లడించారు. కాలిఫోర్నియాలోని ఆల్మండ్ బోర్డ్‌తో కలిసి ఇటీవల నిర్వహించిన యు గవ్ సర్వేను కూడా ఈ చర్చలో ప్రస్తావించారు, భారతదేశంలోని అగ్రగామి 5 శాఖాహార ప్రోటీన్ వనరులలో బాదం స్థానం పొందిందని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం అన్ని ప్రాంతాలలో 10 మందిలో 6 గురు కంటే ఎక్కువ మంది బాదంను అధిక ప్రోటీన్ వనరుగా గుర్తిస్తున్నారు. అలాగే 10 మందిలో 8 మంది తాము ప్రతిరోజూ బాదంను తీసుకుంటామని చెప్పారు, ఇది భారతదేశంలో పోషకమైన చిరుతిండిగా ప్రజాదరణను బలోపేతం వెల్లడిస్తుంది. న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ "మన బిజీ జీవనశైలి తరచుగా అనారోగ్యకరమైన ఆహార ఎంపికలకు దారితీస్తుంది. చిన్న మార్పులు పెద్ద తేడాను కలిగిస్తాయని నేను నమ్ముతున్నాను. అల్ట్రా-ప్రాసెస్డ్ స్నాక్స్ కు బదులుగా బాదం వంటి సహజ ఎంపికలను చేసుకోవటం వంటివి దీనిలో ఉన్నాయని తెలిపారు. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండిన బాదం మీరు సంతృప్తి చెందడానికి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి , గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నిర్వహణ , మెరుగైన చర్మానికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో బహుళ బాధ్యతలను నిర్వహించేటప్పుడు వీటిని తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శక్తివంతమైన మిత్రులుగా మారతాయి" అని అన్నారు. భారతీయ మోడల్, అందాల పోటీ టైటిల్ విజేత మరియు వ్యవస్థాపకురాలు, ప్రజ్ఞ అయ్యగారి మాట్లాడుతూ "మోడలింగ్ పరిశ్రమలో ఉండటం వల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి ప్రయత్నిస్తూనే నేను తరచుగా షూట్‌లలో పాల్గొంటుంటాను. నా బిజీ షెడ్యూల్‌కు సరిపోయే పోషకమైన, సహజమైన , అనుకూలమైన స్నాక్స్ కోసం నేను ఎల్లప్పుడూ వెతుకుతుంటాను. బాదం పప్పులు చిన్నప్పటి నుండి నాకు ఇష్టమైనవని తెలిపారు. అవి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉందనే భావన కలిగిస్తాయి. అనారోగ్యకరమైన చిరుతిండిని నివారించడానికి నాకు సహాయపడతాయి. నా దినచర్యలో బాదం పప్పును చేర్చుకోవడం వల్ల నా చర్మంతో సహా నా మొత్తం ఆరోగ్యంలో స్పష్టమైన తేడా వచ్చిందన్నారు. నేను వాటిని వాటి సహజ రూపంలో తినడానికి ఇష్టపడతాను. నేను ఎక్కడికి వెళ్లినా ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్లడం మాత్రం మరువను " అని అన్నారు. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాదం వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని రోజువారీ దినచర్యలలో చేర్చడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో ఆరోగ్యకరమైన జీవనానికి బాదం ఎంతో ఉపయోగడుతుందని ప్యానెలిస్టులు తెలిపారు.

# అంతగా ఆశించడం కూడా అత్యాశే!



రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను చూస్తుంటే మహాకవి వేమన శతకంలోని 'అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను..' అనే పద్యం పదే పదే గుర్తుకువస్తున్నది. అటు అల్పుడు ఇటు శాంతమూర్తి బుద్ధిని పోల్చిన తీరును బేరీజు వేసుకోవాలి. ఇదే పద్యంలో 'కంచుమ్రోగునట్లు కనకంబు' అనే వ్యాఖ్యానాలను కూడా గుర్తుచేసుకోవాలి. కంచు శబ్దం చేసినట్టుగా, బంగారం శబ్దం చేయదు! అలాగే అల్పబుద్ధి కలిగినవాడిని కంచుతోనూ, శాంతమూర్తిని బంగారంతో పోల్చాడు వేమన. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్పబుద్ధి కలిగినవాడు కాబట్టే ఎప్పుడూ.. డాంబికాలు పోతూ, ఆడంబరంగా, తుపాకీ రాముడి వలె మాటలు చెప్తుంటడు. శాంతమూర్తి అయిన కేసీఆర్ ఎల్లప్పుడూ శాంతంగా ఉంటాడు. ఓటుకు నోటు కేసు లో నిందితుడైన రేవంత్‌ను, ఒంటి చేత్తో రాష్ట్రాన్ని సాధించి తెచ్చుకొని తెలంగాణను అన్నిరంగాల్లో నంబర్ వన్‌గా నిలిపిన కేసీఆర్‌తో పోల్చడమే సరికాదు. సీఎం రేవంత్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీలో నే విపరీతమైన చర్చ జరుగుతున్నది. ఓ మరుగుజ్జుకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చినందుకు ఆ పార్టీ హైకమాండ్ సిగ్గుతో తలదించుకుంటున్నట్టుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. పద్నాలుగేండ్ల ఉద్యమ పార్టీ, పదేండ్ల అధికార పార్టీ అయిన బీఆర్‌ఎస్‌ను కాదని, అబద్ధపు ప్రచారాలు నమ్మి ప్రజ లు కాంగ్రెస్ పారీకి ఓ అవకాశం ఇచ్చారు. బీఆర్‌ఎస్ కంటే, కేసీఆర్ పాలనను మరిపించే విధంగా రేవంత్ పాలన ఉంటుందని తెలంగాణ ప్రజలు ఆశించారు. అందుకనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఐదేండ్లు సుభిక్ష పాలన అందించాలని, బీఆర్‌ఎస్ కంటే రెట్టిం పు పాలన సాగించాలని నిండైన ఆశీర్వచనం ఇచ్చారు. గాడి తప్పుతున్న పాలన పట్ల విమర్శలు గుప్పించరాదని, ఏడాది సమయం ఇవ్వాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హితవు పలికారు. తెచ్చుకున్న తెలంగాణ తెర్లవుతున్నా, తన పథకాలన్నింటినీ రద్దు చేస్తున్నా, కార్యకర్తలు, నేతలపై కేసులు పెడుతున్నా మౌనంగా ఉన్నారే తప్ప, రేవంత్‌ను విమర్శించలేదు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికివొదిలి పదే పదే కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్ల దండకం తో మాట్లాడుతున్నారు. రేవంత్ వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నా, మాట్లాడాలన్నా ఆయన స్థాయికి తగ్గవారెవరున్నారని ప్రశ్నించడం తప్పా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడమే మంచిదని ఓ కొడుకుగా ఆయన తలపోయడంలో తప్పేమిటి? నిజంగా కూడా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావాలి? ఎవరితో చర్చించాలి? ఓ పక్క ఏడాదిన్నర ఏడుపుగొట్టు పాలన చూసి ప్రజల పక్షాన అసెంబ్లీకి కేసీఆర్ రావాలని, ఆయన సలహాలు కావాలని ఓ పక్క కాంగ్రెస్ సీనియర్లు అంటుంటే సారొస్తే ఏం జరుగుతుందో ముందే ఊహించి ఆయన్ను కట్టడి చేసే చర్యలకు సీఎం రేవంత్ రెడ్డి ఒడిగట్టినట్టు స్పష్టమవుతున్నది. అంటే అన్నంపెట్టిన వాడికి సున్నం పెట్టేవిధంగా ఆశీర్వచనాలందించిన కేసీఆర్‌నే తరచూ తూలనాడటం, ఆయన కుటుంబాన్ని లక్ష్యం చేయ డం ఓ అడుగు ముందుకేసి ఆయన మరణాన్ని కోరుకోవడం అంటే ముఖ్యమంత్రి తన స్థాయిని తానే దిగజార్చుకోవడం. ఆరోగ్యంగా , ఆపద్బాంధవుడిలా ఉం డే కేసీఆర్ మార్చురీకి పోవాలని నీచ బుద్ధితో సీఎం రేవంత్ ఎందుకు కోరుకుంటున్నరు? ఎంత శత్రువై నా, పగ, ప్రతీకారం ఉన్నా ఎదుటి వ్యక్తి మరణాన్ని ఎలా కోరుకుంటారు? అసలు రేవంత్ ఉద్దేశమేమిటన్న చర్చ జోరుగా సాగుతున్నది. ఓ పక్క కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన విలువైన సూచనలు పాలన అనుభవాలు తెలంగాణ కు అనివార్యమని స్పీకర్, మంత్రులు సహా కాంగ్రెస్ పార్టీ సీనియర్లు నేరుగా వెళ్లి బతిమిలాడుతుంటే ఇం కోపక్క సీఎం రేవంత్ కేసీఆర్‌ను కేంద్రంగా చేసుకుని 15 నెలల నుంచి చేస్తున్న విమర్శలను చూస్తుంటే నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తూ కడుపులో విషపు కత్తులు పెట్టుకు తిరుగుతున్నట్టుగానే కనిపిస్తున్నాయి. రాష్ట్రాన్ని తెచ్చిన పెద్దాయన మరణశాసనా న్ని స్వయంగా సీఎం లిఖించడాన్ని తెలంగాణ సమా జం నిశితంగా గమనిస్తున్నది. కేసీఆర్ స్ట్రెచ్చర్ మీద ఉన్న తెలంగాణ వాదానికి ఊపిరిపోసి రాష్ట్రాన్ని సాధించినవారు. మార్చురీకి మర్లుతున్న రైతుల జీవితాలను మార్చడానికి భగీరథ తపస్సు చేసినవారు. వలస పాలకుల చేతిలో జీవచ్ఛవంలా ఉన్న తెలంగాణకు జీవం పోసినవారు. నీళ్లు లేక నెర్రలు బారిన ఈ నేలకు కృష్ణా, గోదావరి జలాలతో దూప తీర్చినవారు. అన్నం మెతుకు దొరకని తెలంగాణను అన్నపూర్ణగా మార్చినవారు. షాక్‌లు ఇచ్చే కరెంటును సరిచేసి 24 గంటల వెలుగులు విరజిమ్మేలా చేసినవారు. తెర్లయిన తెలంగాణ బతుకుల కు తెరచాపై గమ్యం చూపినవారు కేసీఆర్. బక్క పలుచని మనిషైనా ఉక్కు గుండె గలవాడు కేసీఆర్. గడ్డి పోచ లెక్క పదవులను విసిరేసి తెలంగాణను సాధించి ప్రజల హృదయాలను గెలుచుకున్నవారు కేసీఆర్. అలాంటి ధీశాలిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన వ్యాఖ్యల పట్ల యావత్తు తెలంగాణ సమాజం తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తున్నది. హెూదా, వయస్సు, యశస్సు గుర్తెరుగకుండా ఉచ్చం, నీచం తేడా తెలియని సభా నాయకుడి మధ్య కూర్చుంటే సభకే అవమానం. కేసీఆర్ ఇవాళ అధికారంలో లేకపోవడం వల్ల ఆయన లోటు స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. నిర్బంధకాండ, అక్రమ కేసులు, అరెస్టులు నిత్యకృత్యమయ్యాయి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి జీవనాడిగా నిలిచిన రైతు బంధును కోల్పోయారు. మత్స్యకారులు చేప పిల్లల పంపిణీ కోల్పోయారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దళిత బంధును కోల్పోయారు. బీసీలకు బాసటగా నిలిచిన బీసీ బంధును కోల్పోయా రు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు కేవలం వ్యక్తిగత కక్షతోనే చరమగీతం పాడాడు. గుర్రానికి వేగం ఉండాలి. ఏనుగుకు బలం ఉండా లి. రాజుకు పాలనాదక్షత ఉండాలి. మంత్రికి తెలివి ఉండాలి. బంటుకు భక్తి ఉండాలి. సేనాధిపతికి వ్యూహం ఉండాలి. సైనికుడికి తెగింపు ఉండాలి. ఇవన్నీ కలగలిపే రాజ్యం, ఆ రాజ్యం సుభిక్షం. పై లక్షణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవ్వరికీ ఏ ఒక్క లక్ష ణం లేదన్నది సుస్పష్టం. అసమర్థుడి చేతిలో రాష్ట్రాన్ని పెట్టి ఫలితాలు ఆశించడం వృథా ప్రయాస. అబద్ధాలు, మోసాల్లో రాటుదేలిన ముఖ్యమంత్రి రేవంత్ నుంచి తెలంగాణ సమాజం ఇంతకన్న ఎక్కువగా ఆశించడం కూడా దండుగే.

# షాకింగ్ రేటింగ్స్





సినిమా విడుదల కాగానే, రేటింగ్స్ కోసం వెతికేస్తున్నారా? ఐఎండీబీ, బుక్ మై షో, రాటెన్ టొమాటోస్ తదితర సంస్థలు ఇచ్చే రేటింగ్స్ ఆధారంగా సినిమా చూడాలా వద్దా అని నిర్ణయించుకుంటున్నారా? అయితే, మీరు మోసపోవచ్చు! 'బుజ్జితల్లీ వచ్చేత్తన్నానే.. !!' అన్న మాటల్లో ఏమోషన్ చూడాలి గానీ.. రేటింగ్ కాదు! ఎందుకంటే.. సినిమా రేటింగ్స్ వెనుక ఓ పెద్ద మాఫియానే నడుస్తున్నదని మీకు తెలుసా? ఈ మాఫియా ఎలా పనిచేస్తుందో, ప్రేక్షకులను ఎలా మోసం చేస్తున్నారో తెలిస్తే షాక్ అవుతారు. సినిమా విడుదలవుతూనే పలు రేటింగ్ వెబ్‌సైట్లలో పాజిటివ్ లేదా నెగటివ్ రేటింగ్స్ పుంజుకోవడం మీరు గమనించే ఉంటారు. మరైతే, ఈ రేటింగ్స్ నిజమేనా? లేక డబ్బుతో నడిచే గేమా? చాలా సినిమాల రేటింగ్స్ వెనుక పెయిడ్ రివ్యూస్ ఓ పెద్ద బిజినెస్‌గా మారింది. ఓ భారీ బడ్జెట్ మూవీని ప్రమోట్ చేయాలంటే డిజిటల్ మార్కెటింగ్ టీమ్‌లు ముందుగా హై రేటింగ్స్ అందజేస్తాయి. ఈ రేటింగ్స్ చూసి ప్రేక్షకులు థియేటర్‌కి పరుగులు పెడతారు. కానీ, కొన్ని రోజుల్లో అసలు నిజం బయటపడుతుంది! సినిమా విడుదల కాగానే, కొన్ని నిర్మాణ సంస్థలు, పీఆర్ ఏజెన్సీలు డబ్బులు ఇచ్చి మరీ రేటింగ్స్ పెంచేస్తున్నాయి. సినీ జర్నలిస్టులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, బోట్స్.. ఇలా చాలామంది రేటింగ్ మాఫియాలో భాగస్వాములే అనేది కాదనలేని సత్యం. ఉదాహరణకు, ఒక పెద్ద సినిమా విడుదల కాగానే పేరొందిన సైట్ లో 5/5 రేటింగ్స్‌తో సమీక్షలు వెల్లువెత్తుతాయి. మరోవైపు ప్రత్యర్థి నిర్మాణ సంస్థలు.. ఫ్యాన్ గ్రూపులు నెగెటివ్ రేటింగ్స్ ఇచ్చి సినిమాను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తాయి. ఇంకా చెప్పాలంటే.. యూట్యూబర్లు, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా వేదికలపై తప్పుడు ప్రచారం చేస్తారు. బాక్సాఫీస్ కలెక్షన్లు రాకముందే సినిమా ఫ్లాప్ అని కన్‌ఫర్మ్ చేసేస్తున్నారు.

### ప్రేక్షకులు బకరాలు.. ప్రొడ్యూసర్లకు నష్టాలు..

రేటింగ్ మాఫియా వెనుక ఫేక్ నెగెటివ్ క్యాంపెయిన్లు కూడా ఉంటున్నాయి. కొన్ని సినిమాలు విడుదలకు ముందే ఐదు పాయింట్లకుగాను ఒకటో, రెండో రేటింగ్ ఇచ్చి ముంచేస్తున్న ఫేక్ రాయుళ్లు. ఒకే వ్యక్తి వందల అకౌంట్లతో నెగెటివ్ రివ్యూస్ ఇవ్వగలడు. ఇది టికెట్ కొనాలనుకున్న ప్రేక్షకుడిపై చాలా ప్రభావం చూపుతున్నది. దీంతో మంచి సినిమాలు కూడా ప్రేక్షకుల ఆదరణ లేక డిజాస్టర్స్‌గా మిగిలిపోతున్నాయి. ఈ రేటింగ్స్ మాఫియా వల్ల ప్రేక్షకులు బకరాలైతే, నిజాయతీగా సినిమాలు తీసే దర్శకనిర్మాతలూ మునిగిపోతున్నారు. నానాటికీ థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గి, డిజిటల్ పైరసీ పెరుగుతున్నది. ఈ రేటింగ్ వెబ్‌సైట్‌లో బోట్ అకౌంట్స్ హవా పెరిగింది. ఇటీవల కొన్ని పెద్ద సినిమాలు విడుదల రోజు 4.5 రేటింగ్‌తో మొదలై, నాలుగు రోజుల్లో 2కి పడిపోయాయి. నిజమైన ప్రేక్షకుల కంటే, బోట్ అకౌంట్స్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నది. సైబర్ సెక్యూరిటీ నిపుణుల ప్రకారం.. వీటిని పూర్తిగా నిలువరించడం అసాధ్యమే! అయితే వాస్తవమైన యూజర్ రివ్యూలను గుర్తించేందుకు కొన్ని కొత్త టెక్నిక్స్‌ను వెబ్‌సైట్లు అమలు చేయాల్సిన అవసరమైతే ఉంది.

### అభిమానులేం చె బుతున్నారు?

'ఆన్‌లైన్ రేటింగ్స్ సినిమాలకు చక్కని ప్రామాణికంగా నిలవాలి గానీ, ఆడియెన్స్‌ను తప్పుదోవ పట్టించేలా ఉండకూడదు! ఒకరిపై ఒకరు రివ్యూస్‌తో దాడి చేసుకుంటే, నాణ్యమైన సినిమాలకు నష్టం!! రేటింగ్స్ కాకుండా, ట్రైలర్, మౌత్ టాక్, ఫిల్మ్ క్రిటిక్స్ అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని సూచిస్తున్నారు విశ్లేషకులు. ఫేక్ హైప్, నెగెటివ్ క్యాంపెయిన్ల వల్ల నిజమైన టాలెంట్ వెలుగులోకి రాకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రేక్షకులు సినిమా థియేటర్లో చూడాలా? వద్దా? అనేది ఆన్‌లైన్ రేటింగ్స్ మీద ఆధారపడి నిర్ణయించడం కరెక్టు కాదు. థియేటర్‌కు వెళ్లి సినిమా టికెట్ కొనకముందే, ఆన్‌లైన్ రేటింగ్ చూసి సినిమాను అంచనా వేయడం ఎంత వరకు సబబు అని ప్రేక్షకులు వేసుకోవాల్సిన ప్రశ్న! నటీనటులు నచ్చి, సంగీతం మెప్పించి, దర్శకుడి ప్రతిభపై నమ్మకం ఉండి, ట్రైలర్ ఆసక్తికరంగా ఉందనిపిస్తే.. సినిమా చూడాలన్న నిర్ణయానికి రావాలి! అప్పుడు కూడా ఎందుకులే అనిపిస్తే%ొా% చూడకపోవడం మీ ఇష్టం. అంతేకానీ, రేటింగ్స్ ఆధారంగా నిర్ణయానికి రావొద్దు.

### రేటింగ్స్ ఎలా గుర్తించాలి?

రేటింగ్స్ చూసినప్పుడు.. ఎక్కువ శాతం 1 ఇచ్చి, ఆ వెంటనే దానికి విరుద్ధంగా 5 స్టార్ రేటింగ్స్ కనిపిస్తే అది మానిప్యులేట్ బాపతు అని గుర్తించాలి. కొన్ని సమీక్షల్లో సహజత్వం ఉండదు. సన్నివేశాలు, వాటి తాలుకూ భావోద్వేగాల గురించి వీటిలో ప్రస్తావించరు. సాధారణ పదజాలంతో ఏదేదో రాసేస్తారు. ఇలాంటి రివ్యూలను బోట్స్ లేదా డబ్బులు తీసుకుని రాసినవిగా అనుమానించాలి. సినిమా విడుదలైన కొన్ని గంటల్లోనూ రివ్యూ స్కోర్‌లో ఊహించని హెచ్చుతగ్గులు గమనిస్తే కచ్చితంగా ఫేక్ అని నిర్ణయానికి రావాలి. కామెంట్స్ వికృతంగా కనిపిస్తే.. నెగెటివ్ పబ్లిసిటీ చేస్తున్నారని గుర్తించాలి. నకిలీ సమీక్షలు రాసిన వ్యక్తులు, సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకోవాలి. రివ్యూలను నమ్మి సినిమా చూడాలా? వద్దా? అనే నిర్ణయానికి రావడం సరైన విధానం కాదని ప్రేక్షకులకు అవగాహన కల్పించాలి. సినిమా విడుదలైన మొదటి మూడు రోజులు రేటింగ్స్‌ను నిషేధించాలి. గతంలో సినిమా విడుదలైన రెండు వారాల తర్వాతే రివ్యూలు ఇచ్చేవారు! అప్పటికి సినిమా భవిష్యత్తును ప్రేక్షకులు తేల్చేసే వారు కూడా!

# ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చట్టాల బాధ్యత రాష్ట్రాలదే లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రకటన




ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గ్యాబ్లింగ్‌కు సంబంధించిన చట్టాలను రూపొందించడం రాష్ట్రాల బాధ్యతని కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది. లోక్‌సభలో ఈ అంశంపై డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం.. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లను నిషేధించడానికి ఎందుకు నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, ఈ విషయంలో కేంద్రం సైతం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ.. రాజ్యాంగం ప్రకారం.. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ రాష్ట్రాల జాబితా కిందకు వస్తాయని, ఈ క్రమంలో చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు ఉందన్నారు. 'రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి, దేశ సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించండి' కేంద్ర మంత్రి స్పందించారు. ఇప్పటి వరకు 1,410 ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లపై చర్యలు తీసుకున్నామని, వాటిని నిషేధించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా చర్యలు తీసుకుంటోందని, అయితే చట్టపరంగా తమ ప్రాంతాల్లో వాటిని నియంత్రించడం రాష్ట్రాల బాధ్యత అని పేర్కొన్నారు. 'ఇండియన్ జస్టిస్ కోడ్' సెక్షన్ 112 కింద ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చర్యలు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

# చిన్న షేర్లు.. పెద్ద లాభాలు.. 2024-25లో రిటైల్ ఇన్వెస్టర్లకు జోష్

**8 శాతం ఎగిసిన బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ**

**6 శాతం పుంజుకున్న మిడ్‌క్యాప్ ఇండెక్స్**

**5 శాతం వృద్ధితో సరిపెట్టుకున్న సెన్సెక్స్**



సోమవారం (మార్చి 31)తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో మదుపరులకు చిన్న షేర్లు పెద్ద లాభాలనే పంచిపెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు పరుగులు పెట్టాయి మరి. రిటైల్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టుబడులకు దిగడంతో చిన్న, మధ్యశ్రేణి స్టాక్స్ విలువ అమాంతం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 3,471.79 పాయింట్లు లేదా 8 శాతం పుంజుకున్నది. మిడ్‌క్యాప్ సూచీ సైతం 2,209 పాయింట్లు లేదా 5.61 శాతం ఎగిసింది. ఇదే సమయంలో బీఎస్ఈ లార్జ్‌క్యాప్ సూచీ సెన్సెక్స్ మాత్రం 5.10 శాతం మేరకే పెరిగింది. గడిచిన ఏడాది కాలంలో 3,763.57 పాయింట్లు అందిపుచ్చుకున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

**ఆఖర్లో ఉత్సాహంగా..**

మార్చి నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. అంతకుముందు వరుసగా 5 నెలల (అక్టోబర్-ఫిబ్రవరి)పాటు సూచీలు పతనమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్చి నెల ఇన్వెస్టర్లు సెల్లింగ్ ప్రెషర్ నుంచి బయ్యింగ్ మోడ్‌లోకి రావడం మార్కెట్ సెంటిమెంట్‌ను ఎంతగానో పెంచిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ ఒక్క నెలలోనే సెన్సెక్స్ 4,216.82 పాయింట్లు లేదా 5.76 శాతం పెరగడం గమనార్హం. అలాగే స్మాల్‌క్యాప్ 3,555.23 పాయింట్లు లేదా 8.25 శాతం, మిడ్‌క్యాప్ 2,939.10 పాయింట్లు లేదా 7.61 శాతం ఎగబాకాయి. ఫలితంగా అప్పటిదాకా వాటిల్లిన నష్టాలు కనుమరుగైపోయాయి. నిజానికి విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్నా.. దేశీయ సంస్థాగత మదుపరుల (డీఐఐ)తోపాటు, రిటైల్ ఇన్వెస్టర్లు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈక్విటీలు ఆకర్షణీయ ప్రదర్శననే కనబర్చగలిగాయి. అయితే మార్చి ద్వితీయార్ధంలో ఎఫ్ఐఐలు కూడా తిరిగి పెట్టుబడులపట్ల ఆసక్తి కనబర్చడం, ఈక్విటీల్లోకి నిధుల వరదను పారించడం కూడా కలిసొచ్చిందని నిపుణులు మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**ఆల్‌టైమ్ హైలో..**

2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఈ లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలన్నీ ఆల్‌టైమ్ హై రికార్డులను నమోదు చేశాయి. లార్జ్‌క్యాప్ ఇండెక్స్ సెన్సెక్స్ నిరుడు సెప్టెంబర్ 27న మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 85, 978.25 పాయింట్లను తాకింది. ఇక సెప్టెంబర్ 24న మిడ్‌క్యాప్ సూచీ 49,701. 15 పాయింట్ల గరిష్ఠాన్ని అందుకున్నది. డిసెంబర్ 12న స్మాల్‌క్యాప్ సూచీ 57,827.69 పాయింట్లను చేరింది. ఇక బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో గత ఏడాది సెప్టెంబర్‌లోనే రూ.478 లక్షల కోట్లకు వెళ్లింది. అయితే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రావడం, పరస్పర సుంకాల హెచ్చరికలు చేయడం.. భారత్‌సహా ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. దీంతో తర్వాతి రోజుల్లో పరుగులకు బ్రేక్ పడ్డట్టైంది. కాగా, 2023-24లో బీఎస్ఈ సెన్సెక్స్ 14,659. 83 పాయింట్లు లేదా 24.85 శాతం, మిడ్‌క్యాప్ 15,013.95 పాయింట్లు లేదా 62.38 శాతం, స్మాల్‌క్యాప్ 16,068.99 పాయింట్లు లేదా 59.60 శాతం పెరిగాయి.

# కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు.. 1300 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..



కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజునే దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా సుంకాల ఆందోళనలతో సెంటిమెంట్ దిబ్బతిన్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మార్కెట్లు పతనమవుతున్నాయి. ఈద్ సందర్భంగా సోమవారం మార్కెట్లు పని చేయని విషయం తెలిసిందే. మంగళవారం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ప్రారంభంలోనే సెన్సెక్స్ 639.13 పాయింట్లు తగ్గి.. 76,775.79 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సైతం 180.25 పాయింట్లు తగ్గి 23,339.10 పాయింట్లకు చేరింది. ప్రస్తుతం సెన్సెక్స్ 1265.12 పాయింట్లు తగ్గి.. 76149.80 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. ఇక నిఫ్టీ 322.65 పాయింట్లు తగ్గి.. 23,196.70 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతికార టారిఫ్‌లపై బుధవారం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదే సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్ల అమ్మకాలతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. ఇక చమురు ధర పెరగడం కూడా ఓ కారణం. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.51 శాతం పెరిగి 74.74 డాలర్లకు చేరుకుంది. భారత్ చమురు దిగుమతులపై ఆధారపతుండడగా.. చమురు ధరల పెరుగుదల మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దానికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. శుక్రవారం రూ.4352.82 కోట్ల విలువ షేర్లను విక్రయించారు. ఇక ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో ఆర్థిక మాంద్యం ప్రభావం పడే అవకాశం ఉందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ ఫైనాన్స్ సర్వీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందాల్కో, హెచ్‌సీఎల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్ నష్టాల్లో కొనసాగుతుండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో కొనసాగుతున్నాయి.

# ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి కొత్త రూల్స్.. క్రెడిట్ కార్డుల నుంచి ఇన్‌కం ట్యాక్స్ వరకు మారేవి ఇవే..!




మార్చి నెల నేటితో ముగియనున్నది. రేపటి నుంచి ఏప్రిల్ మాసం మొదలవనున్నాయి. ప్రతి నెలా కొత్తగా రూల్స్ అమలులోకి వస్తుంటాయి. ఈ ఏప్రిల్ ఒకటి నుంచి సైతం బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్, యూపీఐ రూల్స్, గ్యాస్ ధరల్లో మార్పులు సహా కొన్ని నిబంధనలు మారబోతున్నాయి. దాంతో జనాల జేబుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఏప్రిల్ ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఒకసారి తెలుసుకుందాం రండి..!

**కొత్త ఆదాయపు పన్ను నియమాలలో మార్పులు**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కొత్త పన్ను స్లాబ్‌లు, రేటు మార్పులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సవరించిన ఆదాయపు పన్ను నియమాలు ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త ఆదాయపు పన్ను నియమాల ప్రకారం.. సంవత్సరానికి రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. జీతం పొందే వ్యక్తులు రూ.75వేల ప్రామాణిక మినహాయింపు ప్రయోజనాన్ని పొందుతారు. దాంతో రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

**యూపీఐ రూల్స్ సైతం..**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ భద్రతను పెంచడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. చాలాకాలంగా పని చేయని బ్యాంకుల యూపీఐ లావాదేవీలను మూసివేయనున్నారు. యూపీఐకి లింక్ చేయబడిన డియాక్టివేట్ అయిన వాటిని దశలవారీగా తొలగించేందుకు ఎన్‌పీసీఐ బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదేశించింది. యూపీఐకి లింక్ చేసిన మొబైల్ నంబర్ చాలాకాలంగా ఉపయోగించకపోయినట్లయితే ఏప్రిల్ నుంచి నిలిచిపోయే అవకాశం ఉంటుంది.

**క్రెడిట్ కార్డు రూల్స్‌లోనూ మార్పులు..**

ఏప్రిల్ నుంచి క్రెడిట్ కార్డులకు సంబంధించి రూల్స్ సైతం మారనున్నాయి. పలు బ్యాంకులు ఆయా కార్డుల రివార్డ్ పాయింట్లలో కోత విధించిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ సింప్లిక్లిక్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్ రివార్డు పాయింట్ల రూల్స్ మారాయి. ఎయిర్ ఇండియాతో ఎయిర్‌లైన్ విలీనం తర్వాత యాక్సిస్ బ్యాంక్, విస్తారా క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలను సవరిస్తున్నది. ఇవి కొత్త ఆర్థిక సంవత్సరంలో అమల్లోకి వస్తాయి.

**ఏకీకృత పెన్షన్ పథకం**

ఆగస్టు 2024లో ప్రభుత్వం ప్రారంభించిన ఏకీకృత పెన్షన్ పథకం పాత పెన్షన్ పథకాన్ని భర్తీ చేస్తుంది. ఇది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది. కొత్త పెన్షన్ పథకానికి సంబంధించిన రూల్స్ మార్పు దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రభావితం చేయనున్నది. దీని కింద కనీసం 25 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగులు గత 12 నెలల సగటు ప్రైమరీ సాలరీలో 50 శాతానికి సమానమైన పెన్షన్ పొందుతారు.

**జీఎస్టీ రూల్స్.. మల్టీ ఫాక్టర్ అథెంటికేషన్**

ఏప్రిల్ ఒకటి నుంచి జీఎస్టీ రూల్స్ సైతం మారనున్నాయి. పన్ను చెల్లింపుదారుల కోసం సేవల పన్ను పోర్టల్‌లో ఇప్పుడు మల్టీ-ఫాక్టర్ అథెంటికేషన్ ఉంటుంది. ఇది పన్ను చెల్లింపుదారుల భద్రతను మెరుగుపరిచేందుకు ఎంఎఫ్‌ఏని తీసుకువచ్చింది. 180 రోజుల కంటే ఎక్కువ పాతది కాని ఆధార్ పత్రాలకు మాత్రమే ఈ-వేబిల్లులు రూపొందిస్తారు. దాంతో పాటు, వస్తువులు, సేవల పన్ను నెట్‌వర్క్ వ్యాపారాల కోసం ఈ-ఇన్‌వాయిసింగ్ ప్రక్రియలోనూ మార్పులు చేస్తున్నది. ఏప్రిల్ 1 నుండి రూ.10 కోట్ల కంటే ఎక్కువ.. రూ.100 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారాలు ఇన్‌వాయిస్ జారీ చేసిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ఈ-ఇన్‌వాయిస్‌లను అప్‌లోడ్ చేయాలి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.100 కోట్లు.. అంతకంటే ఎక్కువ ఉన్న వ్యాపారాలకు మాత్రమే వర్తిస్తుంది.

**బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్..**

బ్యాంకులు సైతం మినిమం బ్యాలెన్స్ రూల్‌ని మారుస్తున్నాయి. వాస్తవానికి ఖాతా ఉన్న ప్రాంతాన్ని బట్టి కనీస బ్యాలెన్స్‌ని అమలు చేస్తున్నాయి. ప్రాంతాల్లో అధికంగా బ్యాలెన్స్ కాగా.. సెమీ-అర్బన్ ఈ ప్రాంతాలలో మితమైన కనీస బ్యాలెన్స్ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ కనీస బ్యాలెన్స్ ఉండాలనే నిబంధనలు అమలు కానున్నాయి. కనీస బ్యాలెన్స్ ఖాతాలో ఉంచకపోతే.. జరిమానా చెల్లించే అవకాశం రానున్నది. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్‌తో పాటు పలు బ్యాంకులు ఏప్రిల్ ఒకటి నుంచి కనీస బ్యాలెన్స్ రూల్స్‌లో మార్పులు చేయనున్నాయి.

**గ్యాస్ ధరలు..**

ప్రతి నెలా చమురు కంపెనీలు గ్యాస్ ధరలను సవరిస్తుంటాయి. ఈ సారి కూడా ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నది. డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. మార్చిలోనూ పెట్రోలియం కంపెనీలు ధరలను సవరించిన విషయం తెలిసిందే. దాంతో కమర్షియల్ సిలిండర్ ధర స్వల్పంగా పెరిగింది. సిలిండర్‌కు రూ.6 పెరిగింది. ఫిబ్రవరిలోనూ కంపెనీలు రూ.7 వరకు పెంచాయి.

# వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!



దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా లో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వొడాఫోన్ ఐడియా (%ఎ×రూ%) ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

# మరో ఏడాదిన్నరలో రూ.1,00,000 దాటనున్న తులం బంగారం ధర..!



బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు అనేది తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ (28.3 గ్రాముల) బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని భోఫా గ్లోబల్ రిసెర్చ్ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం (10 గ్రాముల) బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని భోఫా గ్లోబల్ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టుబడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గుచూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# గోల్డ్ నిఫ్టీ50.. దీర్ఘకాల పెట్టుబడికి ఏది ఉత్తమం?

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవలి ర్యాలీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీలకు గొప్ప లాభాలనే అందించింది. ఒక్క వారంలోనే సుమారుగా సెన్సెక్స్ 4.35 శాతం, నిఫ్టీ 4.45 శాతం చొప్పున ఎగిశాయి మరి. అయితే ఇన్వెస్టర్స్ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండికి ప్రత్యామ్నాయంగా స్టాక్ మార్కెట్ పెట్టుబడులను ఎంచుకోవడానికి లేదా పెంచుకోవడానికి ఇది చాలదు. ఎందుకంటే ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా అంటే జనవరి-మార్చిలో అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ రెండూ ఇంచుమించుగా 1 శాతం, 0.60 శాతం చొప్పున పడిపోయాయి. ఇదే సమయంలో బంగారం, వెండి ధరలు దాదాపు 17 శాతం, 15 శాతం మేర పెరిగాయి. ఇంకా లోతుగా చెప్పాలంటే జనవరి 1న సెన్సెక్స్ 78,139.01 పాయింట్ల వద్ద మొదలైంది. ఇప్పుడిది 77,414.92 పాయింట్ల వద్ద ఉన్నది. అలాగే నిఫ్టీ 23,644.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రస్తుతం 23,519.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఫలితంగా సెన్సెక్స్ 724.09 పాయింట్లు, నిఫ్టీ 125.45 పాయింట్లు కోల్పోయినైట్టెంది. కానీ బంగారం ధర రూ.78,950 నుంచి రూ.92,150కి ఎగబాకింది. వెండి ధర రూ.89,700 నుంచి రూ.1,03,000లకు చేరింది. దీంతో గోల్డ్, సిల్వర్ రేట్లు గడిచిన 3 నెలల్లో రూ.13,200, రూ.13,300 చొప్పున ఎగిసినైట్టెంది.

**ఇదీ సంగతి..**

పైన చెప్పుకున్న లెక్కలన్నీ స్వల్పకాలిక పెట్టుబడి ఆధారిత గణాంకాలే. కానీ మనం ఇక్కడ చెప్పుకోవాల్సింది దీర్ఘకాలిక పెట్టుబడికి ఏది ఉత్తమం? అన్నదే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపు హెచ్చరికలు.. భారత్‌సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చాయి. దీంతో మెజారిటీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల రక్షణార్థం బంగారం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ



పరిణామాలు స్టాక్ మార్కెట్ సూచీలను దిగువకు, గోల్డ్, సిల్వర్ సూచీలను ఎగువకు పంపాయి. ఇక భారత్ విషయానికొస్తే.. బంగారాన్ని సురక్షిత మదుపు సాధనంగా భావిస్తుంటే, బ్రాడర్ ఈక్విటీ మార్కెట్‌కు, దేశ ఆర్థిక ప్రగతికి నిఫ్టీనే ప్రాతిపదికగా తీసుకుంటారు. కాబట్టి మదుపరుల పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ అనేవి ఇక్కడ కీలకం అని గుర్తుంచుకోవాలి. వాటి ప్రకారం..

**దీర్ఘకాల రాబడులు**

గడిచిన రెండు దశాబ్దాల్లో దేశీయంగా మదుపరులకు బంగారంపై పెట్టుబడులు 8-10 శాతం మేర చక్ర వార్షిక వృద్ధిరేటును అందించాయి. అనిశ్చిత పరిస్థితుల్లోనూ పసిడిపై మదుపు ఆకర్షణీయ ప్రదర్శననే ఇచ్చింది. అయితే దీర్ఘకాలంలో నిఫ్టీలో పెట్టుబడులు 12-15 శాతం వరకు చక్ర వార్షిక వృద్ధిరేటును చూపాయి. దీంతో వృద్ధికే మీ ప్రాధాన్యత అయితే నిఫ్టీ పెట్టుబడులే లాభదాయకం.

**ద్రవ్యోల్బణం సవాళ్లు**

ద్రవ్యోల్బణాన్ని అధిగమించాలంటే బంగారం చక్కని సాధనం. కరెన్సీ విలువ తగ్గితే ఇది పెరుగుతుంది. ఇక స్టాక్ మార్కెట్లు సైతం ద్రవ్యోల్బణాన్ని మించి పరుగులు పెడుతున్నాయి. కంపెనీల లాభాలు, ఆదాయం గణనీయంగా పెరుగుతుండటంతో నిఫ్టీదే పైచేయి.

**ఒడిదుడుకులు**

పుత్తడి ధరల్లో ఒడిదుడుకులు తక్కువే. ముఖ్యంగా ఆర్థిక సంక్షోభాల ప్రభావం పెద్దగా ఉండదు. స్టాక్ మార్కెట్లపై ప్రతీ చిన్నదాని ప్రభావం కనిపిస్తుంది. అయినా త్వరగా కోలుకుంటాయి. స్థిరత్వాన్ని కోరుకునే మదుపరులకు బంగారమే ఉత్తమం. అయితే ఒడిదుడుకులను తట్టుకుని, ఓపిగ్గా ఎదురుచూస్తే నిఫ్టీ లాభం.

**ద్రవ్య లభ్యత**

భౌతిక బంగారాన్ని నగదుగా మార్చుకోవడం కొంత ఇబ్బంది. నాణ్యత, తయారీ ఇతరత్రా ఖర్చులు ఎదురవుతాయి. డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్‌లకు ఈ సమస్య ఉండదు. స్టాక్ మార్కెట్లలో షేర్ల క్రయవిక్రయాలు సులభం. నగదు లభ్యత వేగంగానే ఉంటుంది. కాబట్టి పసిడి కంటే నిఫ్టీ ఇన్వెస్ట్‌మెంట్స్‌నే త్వరగా క్యాష్ చేసుకోవచ్చు.

**పోర్ట్‌ఫోలియోజి**

బంగారం ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలో రిస్క్‌ను తగ్గిస్తుంది. కానీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో ఉంటాయి. అయితే దీర్ఘకాల పెట్టుబడులకు ఈక్విటీలే సరైనవని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ మాట.

**చివరగా..**

మార్కెట్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులనుబట్టి తమ పోర్ట్‌ఫోలియోల్లో స్థిరత్వాన్ని కోరుకునే భారతీయ మదుపరులకు బంగారంపై పెట్టుబడులే ఉత్తమం. అయితే పోర్ట్‌ఫోలియోల్లో వేగవంతమైన వృద్ధిని కోరుకునే ఇన్వెస్టర్లకు ఈక్విటీలే నయం. అయితే నిపుణుల సలహాతో ముందుకెళ్తే మరింత లాభదాయకం.

# ఆరోగ్య బీమా.. ఓ స్మార్ట్ పెట్టుబడి



నేడు వైద్య ఖర్చులు ఏ స్థాయిలో పెరిగిపోయాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా తప్పనిసరి అంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం.. మీ కుటుంబ భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టినట్టే. ఇక గతంతో పోల్చితే ప్రస్తుతం అందుబాటులో ఉంటున్న ఆరోగ్య బీమా పాలసీలు.. కేవలం దవాఖానల్లో చేరికలకేగాక, ఓపీడీ సంప్రదింపులు, టెలీ మెడిసిన్, ముందస్తు వైద్య పరీక్షలు, ప్రసూతి, మానసిక, రిహాబిలిటేషన్, ఇతర ఆరోగ్య సంరక్షణ సేవల్నీ అందిస్తుండటం విశేషం. నిజానికి మారిన జీవనశైలితో ఇప్పుడు చాలామంది వయసుతో సంబంధం లేకుండా షుగర్, బీపీ సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. గుండె-కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదాలబారిన కూడా పడుతున్నారు. దీంతో ఇలాంటివారికి ఆరోగ్య



బీమా, ప్రధానంగా క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్లుండే పాలసీల అవసరం చాలా ఉంటున్నది. ఇలాంటి కవరేజీలను ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌సహా అనేక సంస్థలు ప్రభావవంతంగా అందిస్తున్నాయి. పైగా ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా కోసం చెల్లించే ప్రీమియంలపై పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు. 60 ఏండ్లలోపువారికి ఏటా రూ.25,000దాకా, ఆపై వయసున్న సీనియర్ సిటిజన్లకు రూ.50,000 వరకు పన్ను మినహాయింపులను పొందవచ్చని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి ఈ ఉగాదితో మొదలైన కొత్త ఏడాదిలో ఆరోగ్య బీమా ఆవశ్యకతను గుర్తించి ఓ సానుకూల నిర్ణయం తీసుకోండి. ఒకవేళ ఇప్పటికే ఆరోగ్య బీమా ఉన్నెట్టైతే.. సమగ్ర కవరేజీలుండే, ఇంటిల్లిపాదికి అవసరమయ్యే మరింత మెరుగైన బీమాను కొనడం ఉత్తమం.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com